# 'కూర్మా'నికి కష్టకాలం



**గార-నవభూమి :**గార మండలంలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం శ్రీకూర్మంలో తాబేళ్లకు కష్టకాలం ఎదురవుతోంది. ఈ క్షేత్రంలోని పార్కులో ఉన్న తాబేళ్లు కొన్ని ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నట్లు తెలుస్తోంది. ఈ నేపథ్యంలో వంద తాబేళ్లకు ప్రత్యేక వైద్యం అందించి.. వాటిని పరిరక్షించేందుకు అటవీశాఖ అధికారులు చర్యలు తీసుకున్నారు. ఇటీవల ఇక్కడ కొన్ని తాబేళ్లు మృత్యువాత పడ్డాయి. ఎమ్మెల్యే గొండు శంకర్, అటవీ శాఖ, పశువైద్య శాఖ అధికారులు ఆ తాబేళ్లను పరిశీలించారు. ఈ నెల 4న ఇక్కడ పార్కులో ఆరోగ్యం సరిగా లేని వంద తాబేళ్లను గుర్తించారు. వాటికి మెరుగైన వైద్య సేవలు అందించడానికి వైజాగ్ జూలో యానిమల్ రెస్క్యూ సెంటర్‌కు తీసుకెళ్లారు. అక్కడ వాటికి వైద్య సేవలు అందిస్తున్నారు. ఎక్కువ తాబేళ్లకు నోటి నుంచి నురగ వస్తుండడంతో అవి ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతున్నట్లు అటవీ శాఖ, పశువైద్య శాఖ అధికారులు భావిస్తున్నారు. ప్రస్తుతం పార్కులో ఉన్న 211 తాబేళ్లను రోజూ ఆలయ అధికారులు పర్యవేక్షిస్తూ సంరక్షణ చర్యలు చేపడుతున్నారు.విశాలమైన స్థలం అవసరం.శ్రీకూర్మంలో పదేళ్ల కిందట తాబేళ్ల పార్కు ఏర్పాటు చేశారు. అప్పట్లో ఉన్న కొద్దిపాటి తాబేళ్లకుగానూ చిన్నపార్కు ఏర్పాటు చేయగా.. ప్రస్తుతం వాటి సంఖ్య పెరగడంతో ఇరుకుగా మారుతోంది. విశాలమైన స్థలం లేకపోవడంతో తాబేళ్లు తరచూ అనారోగ్యానికి గురవుతున్నాయి. విశాలమైన స్థలంలో తాబేళ్ల పార్కును ఏర్పాటు చేయాలని భక్తులు కోరుతున్నారు. ఈ దిశగా అధికారులు, ప్రజాప్రతినిధులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నారు.వైద్య సేవలు అందిస్తున్నారు.ఆరోగ్యం బాగోలేని వంద తాబేళ్లను పశువైద్య శాఖాధికారులు పరిశీలించిన తర్వాత వైజాగ్‌లో జూ పార్కుకి తీసుకెళ్లాం. అక్కడ యానిమల్ రెస్క్యూ సెంటర్‌లో ప్రత్యేక వైద్యులు పర్యవేక్షణలో వైద్య సేవలు అందిస్తున్నారు.

## ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా మద్దిపాటి (రాయపాటి) శైలజ





**దెందులూరు మే 11 నవభూమి:**ఆంధ్రప్రదేశ్ లో పలు నామినేటెడ్ పదవులను భర్తీ చేసిన కూటమి ప్రభుత్వం ఏపీ మహిళా కమిషన్ చైర్‌పర్సన్‌గా డా. మద్దిపాటి (రాయపాటి) శైలజ (అమరావతి జేఏసీ) గా పనిచేసిన శైలజను ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వం మహిళ కమిషన్ చైర్ పర్సన్ గా ఎంపిక చేసింది ఈ సందర్భంగా బ్రహ్మయ్య అండ్ కో ఆడిటర్, మద్దిపాటి లక్ష్మీనారాయణ చౌదరి, చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ మద్దిపాటి సీతా రామ్మోహనరావు, విజయవాడ డాక్టర్ రమేష్ గుండె హాస్పటల్ ఎండి డాక్టర్ పోతినేని రమేష్,స్రవంతి మూవీస్ సంస్థ అధినేత పోతినేని రవి కిషోర్, సినీ హీరో పోతినేని రామ్ తండ్రి మురళీ మోహన్ తదితరులు ఏపీ నూతన మహిళా కమిషన్ చైర్మన్ గా ఎంపికైన మద్దిపాటి (రాయపాటి) శైలజ కు బోకేను అందజేసి శుభాకాంక్షలు అందజేశారు.

## సోమవారపు పాడు గ్రామ టిడిపి కమిటీ ఎంపిక

**సోమవారప్పాడు గ్రామ టిడిపి అధ్యక్షుడిగా.**

**కర్రి రంగారావు ఎంపిక**



**దెందులూరు మే 12 నవ భూమి :**తెలుగుదేశం పార్టీ పుట్టిందే బడుగు బలహీన వర్గాల అభివృద్ధి సంక్షేమం కోసం అని తెలుగుదేశం పార్టీని మరింత బలోపేతం చేసేందుకు గ్రామ కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని దెందులూరు వ్యవసాయ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ మాగంటి సురేంద్రనాథ్ చౌదరి, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్ ( మిల్లు బాబు), తెలుగు యువత అధ్యక్షులు మోతుకూరి నాని బాబు అన్నారు. సోమవారం దెందులూరు మండలం సోమవారపు పాడు గ్రామంలో సహకార సంఘం బ్యాంక్ అధ్యక్షులు మాగంటి నాని , తెలుగుదేశం పార్టీ యువ నేత మాగంటి గిరిబాబు, వంశీ పార్టీ నాయకులు కార్యకర్తల ఆధ్వర్యంలో తెలుగుదేశం గ్రామ కమిటీ ఎన్నిక కార్యక్రమా నిర్వహించారు. సోమవారపు పాడు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా కర్రి రంగారావు, జనరల్ సెక్రటరీగా చల్లపల్లి లోకేష్ కుమార్, ఉపాధ్యక్షులుగా సోదిమెల్ల జయరాజు, తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ ట్రెజరర్ గా పాంద్రంకి సూర్యనారాయణ, ఆర్గనైజింగ్ కార్యదర్శిగా బొమ్మ గంటి సురేష్, వెంపల వాసు, సైనా కొండ, కార్యదర్శులుగా ములకాల సోమరాజు, గంగుల సత్యనారాయణ ఎడ్ల యేసురత్నం లను గ్రామ కమిటీగా ఎన్నుకోవడం జరిగిందని తెలుగుదేశం పార్టీ యువ నేత మాగంటి గిరిబాబు తెలిపారు.

## ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా నియమితులైన మాజీ మంత్రివర్యులు

**కే జవహర్‌కి దళిత సేన తరపున శుభాకాంక్షలు**

**తెలియజేసిన దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు**

**జిజ్జువరపు రవి ప్రకాష్**

**దెందులూరు మే 12 నవభూమి :**దళిత సేన రాష్ట్ర కార్యాలయం ఏలూరులో జరిగిన కార్యకర్తల సమావేశంలో దళిత సేన వ్యవస్థాపక అధ్యక్షులు జిజ్జువరపు రవి ప్రకాష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల వారి సమస్యలను నిరంతరం పరిష్కరించే దళితుల పక్షపాతి గొప్ప వ్యక్తి మాజీ మంత్రివర్యులు (ఎక్సైజ్ శాఖ) గౌరవ శ్రీ కే జవహర్ గారికి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎస్సీ కమిషన్ చైర్మన్ గా నియమించబడి నందున శుభాకాంక్షలు తెలుపుతూ జవహర్ గారిని నియమకం చేసినందుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబునాయుడురికి దళిత సేన తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినాము శుభాకాంక్షలు తెలియజేసిన వారిలో దళిత సేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకర్లమూడి వెంకటరావు దళిత సేన ఏలూరు జిల్లా మహిళా అధ్యక్షురాలు బేతాళ జయసుధ పశ్చిమగోదావరి జిల్లా దళిత సేన అధ్యక్షులు చిలి మోహనరావు దళిత సేన పశ్చిమగోదావరి జిల్లా మహిళా అధ్యక్షురాలు దిరుసు పాముల పుష్ప తూర్పుగోదావరి జిల్లా దళిత సేన ఇంచార్జ్ దొండపాటి మాణిక్యాలరావు అన్నమయ్య జిల్లా దళిత సేన ఇంచార్జ్ కిషోర్ ఏలూరు జిల్లా దళిత సేన వర్కింగ్ ప్రెసిడెంట్ స్టాలిన్ ఏలూరు జిల్లా దళిత సేన ఇన్చార్జి మరియు జనరల్ సెక్రెటరీ ఈదియ నిడమర్రు మండల అధ్యక్షులు పెదపాటి ఏసురత్నం శుభాకాంక్షలు తెలియజే శారు.





# జిల్లాస్థాయి అధికారులు మండల కార్యాలయాలను పరిశీలించాలి

◆ గార్లదిన్నె మండల ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో పాల్గొని ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్. ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ

◆ మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించడం హర్షనీయం

**అనంతపురం, మే 12 నవభూమి :**గార్లదిన్నె మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం పక్కన ఉన్న జిల్లా పరిషత్ హైస్కూల్ ఆవరణంలో గార్లదిన్నె మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం నిర్వహించగా, ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ తో కలిసి శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ పాల్గొని ప్రజలనుంచి 360 అర్జీలను స్వీకరించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ..జిల్లా కేంద్రంతోపాటు నియోజకవర్గాలలో, మండలాల్లో కూడా పిజిఆర్ఎస్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతున్నదని, అందులో భాగంగా ఈ రోజున గార్లదిన్నె మండల పరిధిలో పిజిఆర్ఎస్ కార్యక్రమాన్నినిర్వహిస్తున్నామన్నారు. ఈ నేపథ్యంలో ఏ మండలాల నుండి ఎక్కువ ఫిర్యాదులు జిల్లా కేంద్రానికి వస్తున్నాయో అనాలిసిస్ చేయగా అనంతపురం రూరల్, రాప్తాడు,గార్లదిన్నె లో ఎక్కువగా వస్తున్నాయని తెలుసుకొని అందులో భాగంగా ఈ రోజున గార్లదిన్నె నందు ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ రోజున దాదాపు 360 మంది అర్జీ దారులు అర్జీలను ఇవ్వడం జరిగిందని ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, సింగనమల నియోజకవర్గ శాసనసభ్యులు బండారు శ్రావణ శ్రీ జిల్లా అధికారులు, మండల స్థాయి అధికారులు పాల్గొనడం జరిగిందని తెలిపారు. ఇందులో కొన్ని రిపీటెడ్ గా పిటిషన్ వస్తున్నాయని కొందరు నా దృష్టికి తేవడం జరిగిందని దీనిని దృష్టిలో ఉంచుకొని ఒక పిటిషన్ను నేనే స్వయంగా తీసుకొని వెళ్లి పరిశీలించి పరిష్కరించడం జరుగుతుందని అన్నారు. అలాగే రిపీటెడ్ గా వస్తున్న అర్జీలను జిల్లా జాయింట్ కలెక్టర్ , ఉన్నతాధికారులు పరిశీలించి వాటిని పరిష్కరించాలని ఆ సమయంలో ఎవరి వైపు తప్పు ఉందో గ్రహించి వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రానికి ఎక్కువ సంఖ్యలో ఎక్కడి నుంచి అర్జీలు వస్తున్నాయో తెలుసుకొని ఆ మండలాల్లో తర్వాత జరగబోయే ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహించే విధంగా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.పీపుల్స్ ఫస్ట్ (ప్రజలే ముందు) అని దృక్పథంతో జిల్లా యంత్రాంగం ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పనిచేస్తున్నదని అన్నారు. జిల్లాలో రిపీటెడ్ గా భూమికి సంబంధించిన సమస్యలు, రీ సర్వే సంబంధించి సరిగా చేయడం లేదని, సర్వేర్ల సక్రమంగా పరిష్కరించలేదని, ఇంకా దాయాదుల మధ్య భూ సమస్యలు,



కబ్జాల సమస్యలు తదితర సమస్యలు ఎక్కువగా వస్తున్నాయని తెలిపారు. అలాగే అర్జీ దారులు ప్రతి ఒక్కరు కూడా అర్జీ ఇచ్చిన తర్వాత రసీదు తీసుకొని వెళ్లాలని అలాగే మళ్లీ వచ్చే సమయంలో మరో రసీదును వెంట తీసుకొని రావాలని అలా తీసుకొచ్చినచో వాటిని పరిశీలించుటకు సులభంగా ఉంటుందని అలాగే గతంలో అర్జీ పై అధికారులు ఎటువంటి ఎండార్స్మెంట్ చేశారో తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు వీలవుతుందని తెలిపారు. అదేవిధంగా రైతులు కూడా సంపూర్ణమైన సమాచారాన్ని తెలపాలని అలా చేసినచో ఇరు వర్గాలను సమన్వయం చేసి సమస్యను పరిష్కరించేందుకు వీలవుతుందని తెలిపారు. ఇలాంటి సమస్యలపై గ్రామ, క్షేత్రస్థాయి అధికారులపై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందని ఎక్కడైనా ఇలాంటి పొరపాట్లు జరిగిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాస్థాయి అధికారులు అందరూ ఈ రోజున గార్లదిన్నె మండలంలో ఆయా శాఖలకు సంబంధించిన అర్జీలు వచ్చాయో వాటిని భోజన విరామం తర్వాత క్షేత్రస్థాయిలో వెళ్లి వాటిని పరిశీలించి పరిష్కరించాలని, అలాగే అర్జీలు రాని శాఖల జిల్లా అధికారులు మండల కేంద్రాలలోని తమ పరిధిలోని కార్యాలయాలను పరిశీలించి జిల్లా కేంద్రానికి చేరుకోవాలని జిల్లా అధికారులకు ఆదేశించారు.ఈ సందర్భంగా శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ మాట్లాడుతూ.. ఈరోజు గార్లదిన్నె మండలంలో కలెక్టర్ ఆధ్వర్యంలో మండల స్థాయిలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం ఏర్పాటుచేయడం చాలా అభినందించదగ్గ విషయమని తెలిపారు. జిల్లా కేంద్రంలో ఎక్కువ సంఖ్యలో ఏ మండలాల నుండి అర్జీలు వస్తున్నాయో గ్రహించి ఆ మండల కేంద్రంలో అధికారులతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేసి సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తున్నారని ఇది మంచి పరిణామం అని అన్నారు. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత ప్రజా సమస్యల ను పరిష్కరించేందుకు అధికార యంత్రాంగం పనిచేస్తున్నదని అన్నారు. గత ఐదు సంవత్సరాలలో సమస్యను ఎవరికి చెప్పుకోవాలో తెలియని పరిస్థితుల్లో ప్రజలందరూ బిక్కుబిక్కుమని బ్రతికిన పరిస్థితి అని, కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత గ్రామస్థాయి, మండల, నియోజకవర్గ స్థాయిలలో,రెవెన్యూ సదస్సుల నుండి ప్రజా పరిష్కార వేదికలు ద్వారా ప్రజల సమస్యలను తెలుసుకొని వాటిని పరిష్కరించేందుకు కృషి చేస్తున్నదని అన్నారు. గత ప్రభుత్వంలో స్మశానవాటికలు, దేవాదాయ భూములు , పేద ఎస్సీ ఎస్టీ, బీసీ, మైనారిటీ భూములను ఆక్రమించుకునే పరిస్థితిని మనం చూసామని, వాటిని రీ ఎంక్వైరీ చేసి జాయింట్ కలెక్టర్ ఆర్డిఓ అధికారులతో పరిశీలించి పేద ప్రజలకు సమస్యలపై దృష్టి సారించి వాటిని పరిష్కరించాలని అన్నారు. దాదాపు 360 వరకు అర్జీలు వాటిలో రెవిన్యూ సమస్యలు, నీటి సమస్యలు, అకాల వర్షాలు, ఈదురు గాలుల వల్ల పంట నష్టపోయిన రైతుల నుండి, విద్యుత్ సమస్యలపై ఎక్కువగా వచ్చాయని వాటిలో ఇప్పటికిప్పుడు పరిష్కరించే సమస్యలను జిల్లా కలెక్టర్ ద్వారా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇవ్వడం జరిగిందని, మిగిలిన




సమస్యలను త్వరితగతిన పరిష్కరించేందుకు కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ని కోరడం జరిగిందని అన్నారు.ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలోఅమర జవాన్ అగ్ని వీర్ మూడే మురళి నాయక్ కి ఘన నివాళి.ఆపరేషన్ సింధూర్ లో భాగంగా దేశం కోసం ప్రాణ త్యాగం చేసిన అమర జవాన్ అగ్ని వీర్ మూడే మురళి నాయక్ , కల్లి తాండ, గోరంట్ల మండల్, సత్యసాయి జిల్లా వారి ఆత్మ శాంతి కి వారి గౌరవార్థం రెండు నిమిషాలు మౌనం పాటించారు. వారి చిత్రపటానికి పూలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వ, జాయింట్ కలెక్టర్ శివ నారాయణ శర్మ, ఎమ్మెల్యే బండారు శ్రావణి శ్రీ డిఆర్ఓ ఏ.మాలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లురామ్మోహన్,తిప్పేనాయక్, మల్లికార్జున, ఆర్డీఓ కేశవ నాయుడు,జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ప్రజా ప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ, డిఆర్ఓ ఏ.మలోల, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు తిప్పే నాయక్, రామ్మోహన్,మల్లికార్జున,ఆర్డీవో కేశవ నాయుడు, డిపిఓ నాగరాజు నాయుడు,వ్యవసాయ శాఖ జెడి ఉమామహేశ్వరమ్మ,జడ్పి సిఈఓ రామచంద్ర రెడ్డి, జిల్లా సర్వజన ఆస్పత్రి సూపరింటెండెంట్ డా.వెంకటేశ్వరరావు, డిఎంహెచ్ఓ డా.ఈబి.దేవి, డిటిడబ్ల్యువో రామాంజనేయులు, డిఈఓ ప్రసాద్ బాబు,డ్వామా పిడి సలిం భాష, డిటిసి వీర్రాజు, ఆర్టీసీ ఆర్ఎం సుమంత్, ఏపీ ఎస్పీడీసీఎల్ ఎస్సీ శేషాద్రి శేఖర్,డిసిహెచ్ఎస్ డా.పాల్ రవికుమార్, ఎన్టీఆర్ వైద్య సేవ జిల్లా కోఆర్డినేటర్ డా.కిరణ్ కుమార్ రెడ్డి, జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారి పి.తిమ్మప్ప, ఏపీఎంఐపి పిడి రఘునాథరెడ్డి, జిల్లా మైనార్టీ వెల్ఫేర్ ఆఫీసర్ రామసుబ్బారెడ్డి, డిఐపిఆర్ఓ గురుస్వామి శెట్టి,మార్కెటింగ్ యాడ్ పిడి సత్యనారాయణ చౌదరి, వికలాంగుల సంక్షేమ శాఖ ఏడి వినోద్, పశు సంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, జిల్లా రిజిస్టర్ భార్గవ్, జిల్లా ఉపాధి కల్పన అధికారి కల్యాణి, హౌసింగ్ పిడి శైలజ,బిసి వెల్ఫేర్ డిడి కుష్బూ కొఠారి, ఐసిడిఎస్ పిడి నాగమణి, డీసీఓ అరుణకుమారి, హార్టికల్చర్ డి డి ఫిరోజ్, స్కిల్ డెవలప్మెంట్ అధికారి ప్రతాప్ రెడ్డి,గార్లదిన్నె తహసీల్దార్ ఈరమ్మ, పిజిఆర్ఎస్ తహసీల్దార్ వాణిశ్రీ, ఆయా శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ఏపి 2047 స్వర్ణాంధ్ర సాధనే ధ్యేయంగా చంద్రబాబుకు ప్రజా దీవెనలు ఉండాలని శివాలయంలో ప్రత్యేక పూజలు

◆ సంగమేశ్వర రథోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి

**అనంతపురం మే 12 నవభూమి :**ఆంధ్రప్రదేశ్ 2047 స్వర్ణాంధ్ర అభివృద్దే ధ్యేయంగా ముందుకు సాగాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు ప్రజా ఆశీస్సులు ఎల్లప్పుడూ ఉండాలని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. కొత్త చెరువు మండల కేంద్రంలో సంగమేశ్వర స్వామి రథోత్సవం కార్యక్రమానికి మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో పాటు ఎమ్మెల్యే పల్లె సింధూర ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ముందుగా సంగమేశ్వర స్వామి ఆలయంలో శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ పూజారులు ప్రత్యేక పూజలు నిర్వహించి ఎమ్మెల్యేకి తీర్థ ప్రసాదాలు అందజేశారు. సంగమేశ్వరుని ఆశీస్సులు రాష్ట్ర ప్రజలకు కూటమి ప్రభుత్వానికి ఎల్లప్పుడూ ఉండాలని దేవుని కోరుకున్నట్లు తెలిపారు. అభివృద్ధిలో ఆంధ్రప్రదేశ్ దేశంలోనే అగ్రగామి రాష్ట్రంగా తీర్చిదిద్దడమే ముఖ్యమంత్రి చంద్రబాబు ఆశయం అన్నారు. ఆ దిశగా కూటమి ప్రభుత్వ పాలన సాగుతోందని తెలిపారు. అప్పుల్లో ఉన్న ఆంధ్రప్రదేశ్ను అభివృద్ధి వైపు నడిపిస్తున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాలనే దేశానికి నిదర్శనమని మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్రంలో పోలవరం ,అమరావతి రాజధాని నిర్మాణం పూర్తి అయితే అభివృద్ధిలో దేశానికే ఆంధ్రప్రదేశ్ ఒక మార్గదర్శకంగా నిలుస్తుందని తెలిపారు. ప్రజల ఆశీస్సులు ఉన్నంతవరకు కూటమి ప్రభుత్వం అధికారంలో ఉంటుందని తెలిపారు.అనంతరం కొత్తచెరువు లో షాధిఖానా ను పరిశీలించారు. షాదిఖానా కు



మరమత్తులు ,రంగులు చేపట్టారు. ఈ పనులను ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పరిశీలించారు.పుట్టపర్తి లో 19 వ వార్డుల్లో సతీష్ నాయక్ గృహప్రవేశానికి ఎమ్మెల్యే తో పాటు మాజీ మంత్రి హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో కొత్తచెరువు మండల కన్వీనర్లు వలిపి శ్రీనివాసులు ,రామకృష్ణ ,టిడిపి సీనియర్ నాయకులు సాలక్క గారి శ్రీనివాసులు, కాంట్రాక్టర్ లక్ష్మీనారాయణ మాజీ జెడ్పిటిసి లక్ష్మీనారాయణ, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పోలవరం నిర్మాణం పూర్తి అయితే ఎపికి స్వర్ణయుగం

◆ కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యం ◆ పార్టీ నిర్మాణం పటిష్టంగా ఉండాలనే క్షేత్ర స్థాయిలో కమిటీలు ఏర్పాటు

◆ స్థానిక ఎన్నికల్లో టిడిపిని గెలిపించుకుంటేనే గ్రామాలు అభివృద్ధి

**అనంతపురం మే 12 నవభూమి:**ఏపీలో పోలవరం నిర్మాణం పూర్తి అయితే రాష్ట్రానికి స్వర్ణ యుగం వస్తుందని పుట్టపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి పేర్కొన్నారు. ఓడి చెరువు మండల కేంద్రంలోని ఐటిఐ లో టిడిపి కార్యకర్తలతో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథరెడ్డి తో కలిసి ఎమ్మెల్యే మాట్లాడారు. ఏపీ అభివృద్ధికి చంద్రబాబు నాయుడు దశా దిశా కలిగిన ముఖ్యమంత్రి అని కొనియాడారు. కూటమి



ప్రభుత్వంతోనే అభివృద్ధి సాధ్యమన్నారు. అందుకు క్షేత్ర స్థాయిలో టిడిపి నిర్మాణం పటిస్తం చేసుకుంటే స్థానిక ఎన్నికల్లో గెలువు సాధ్యమన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎంపీటీసీ సర్పంచ్ జడ్పిటిసి స్థానాలను సులువుగా గెలవాలంటే క్షేత్రస్థాయిలో కార్యకర్తలు పార్టీ కోసం కష్టపడి పనిచేయాలన్నారు . అన్ని స్థానాల్లో టిడిపి అభ్యర్థులు గెలిచినప్పుడే గ్రామాల అభివృద్ధి సాధ్యమన్నారు. త్వరగా కమిటీలు పూర్తయితే జిల్లా రాష్ట్రస్థాయి కమిటీలు కూడా పూర్తవుతాయన్నారు. టిడిపి బలోపేతానికి ప్రతి కార్యకర్త సైనికుల పనిచేసి ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు ప్రతి ఒక్కరు చిత్తశుద్ధితో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు.ఓడి చెరువు మండల టీడీపీ నాయకులు మాజీ జెడ్పిటిసి పిట్టా ఓబుల్ రెడ్డి ,ఎంపీటీసీ శ్రీనివాసులు , సర్పంచ్ శంకర్ రెడ్డి , టీడీపీ సీనియర్ నాయకులు అంజినప్ప, పీట్ల సుధాకర్ , జాకీర్ , షపి, బోరు రమణ , ఓబులరెడ్డి,మాజీ కన్వీనర్ రాజారెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు రామాంజినేయులు, నిజాం ,గంగాధర్ ,బాలు , శివారెడ్డి , మహిళా నాయకురాలు సుభాషిణి, మస్తానమ్మ తదితరులు పాల్గొన్నారు.

## దరూరి పుల్లయ్య మరణం రాయలసీమకు తీరని లోటు!

**రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ**



**అనంతపురం. మే 12 నవ భూమి :** అనంతపురం మాజీ ఎంపీ ధరూర్ పుల్లయ్య (86) సోమవారం బళ్ళారి లో తుది శ్వాస వదిలారు. ఉరవకొండ నియజక వర్గము వజ్రకరూరు మండలం ఛాయాపురం గ్రామం నకు చెందిన కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘకాలం ఉన్నారు. ఎంపీ గా ఉన్నప్పుడు సాగునీటి కోసం ముఖ్యంగా తుంగ భద్ర జలాల కోసం, హంద్రి నీవా కోసం, కరువు నివారణ కోసం ఎంతో కృషి చేశారు..మాజీ ఎంపీ పుల్లయ్య మరణం రాయలసీమకు తీరనిలోటని,నీటి మళ్లింపు తోనే రాయలసీమ సస్యశ్యామలమవుతుందని ప్రజాతంత్ర శక్తులతో కలిసి ఎన్నో పోరాటాలు సాగించాడని,అలాగే అనంతపురం నగరంలో ఏపీ లైటింగ్స్ పరిశ్రమను స్థాపించి ఎంతోమంది నిరుద్యోగులకు ఉద్యోగాలు కల్పించిన దార్శనికుడు.రెండుసార్లు ఎంపీ గా గెలిచి అనంతపురం పార్లమెంటును ప్రగతి పథాన నడిపించడంతో పాటు,అనంతపురం జిల్లాను ఎడారి నుండి కాపాడడం కోసం ఎంతో కృషి చేశాడని, సిద్ధాంతాలు వేరైనా జిల్లా అభివృద్ధి కోసం పార్టీలు పక్కన పెట్టి, కమ్యూనిస్టు పార్టీ యోధుడు వీకే ఆదినారాయణ రెడ్డి తో కలిసి పని చేశారు. ఆ కారణంగా అతని మరణానంతరం" వి.కే ట్రస్ట్" ఏర్పాటు చేయడంతో పాటు అతని పేరు మీదుగా వికే ట్రస్ట్ భవనం నిర్మాణానికి ఎంతో కృషి చేశారు. వజ్రకరూరు మండలం చాయాపురం గ్రామాభివృద్ధికి ఎంతో తోడ్పడి,ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దాడని, ఉరవకొండ నియోజకవర్గానికి ఎంతో సేవ చేశారని, ధరూరు పుల్లయ్య మరణంతో నీతి,నిజాయితీ,నిబద్ధత కలిగిన ఒక తరం అంతరించిందని, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర మైనార్టీ సెల్ అధ్యక్షులు దాదా గాంధీ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. తమ ప్రగాఢ సానుభూతిని దాదా గాంధీ తెలియజే శారు.

## శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి రథోత్సవంలో తాండ్ర సాంబశివరావు



**బాపట్ల - నవభూమి :** బాపట్ల పట్టణంలో అంగరంగ వైభోగంగాను శోభాయమానంగాను జరిగిన శ్రీమత్ సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావన్నారాయణ స్వామి 1432 వ బ్రహ్మోత్సవాలలో భాగంగా జరిగిన దివ్య రథోత్సవ కార్యక్రమంలో మాజీ సైనికులతో కలిసి ఆ భావదేవుని సేవలో పాల్గొన్న ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర మాజీ సైనిక సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు. కార్యక్రమంలో బాపట్ల అసోసియేషన్ ఉపాధ్యక్షులు పుట్టా ఆది శేషా రెడ్డి, ఉమ్మడి గుంటూరు జిల్లా కో ఆర్డినేషన్ కమిటీ అధ్యక్షులు సుంకర శేషగిరి రావు, తోట దుర్గా రావు, పసుపులేటి ప్రసాద్, మున్నం రాంప్రసాద్ రెడ్డి, బసివి రెడ్డి, పీతా సారధి, రుక్మధర రావు, ఎస్బిఐ స్వాములు, రాయపూడి శ్రీనివాసరావు, ఆట్ల మురళీ రెడ్డి మొదలగు మాజీ సైనికులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
7 | విజయవాడ
మంగళవారం
13,మే, 2025



# ప్రభుత్వ భూమిలో వేసిన వ్యవసాయబోరును స్వాధీనం చేసుకోవాలి

**మాడుగుల మే 12 నవభూమి :**దేవరాపల్లి : మండలం లోని గర్భింగి పంచాయతీ తాటిపూడి సమీపంలో అక్రమణ కు గురైన భూములు స్వాదినం చేసుకోని కప్పుకుపోయిన గెడ్డలను తవ్వించి ప్రభుత్వ భూమిలో వేసిన వ్యవసాయ బోరును స్వాధీనం చేసుకోవాలని కోరుతూ గర్భింగి పంచాయతీ రెవెన్యూ పరిధి సర్వే నెంబర్లు (ఎల్ పి ఎం) 49 లో 11 సెంట్లు భూమి,78 లో 16 సెంట్లు 70, 69, 45 , భూమి,గెడ్డ వాగు ఆక్రమణకు గురికావడం జరిగింది.జిరాయితీ భూమికి అనుకొని ఉన్న మిగిలిన ప్రభుత్వ భూమి సర్వే నెంబర్ల లో ఉన్న ప్రభుత్వ బంజరు,గెడ్డ, వాగు,పోరంబోకు, కొండ పోరంబోకు భూముల్లో ఇష్టానుసారంగా రాళ్లను, బండలను నిబంధనలకు విరుద్ధంగా పేలుడు పదార్థాల తో పేల్చేసి, భూ స్వరూపాన్ని పూర్తిగా మార్చి వేసారు.ప్లాట్లుగా పోల్స్ నిర్మించి రియల్ ఎస్టేట్ వ్యాపారి ఇష్టాను సారంగా చేసేసి , కొనుగోలు చేసింది గోరంత అయితే ఆక్రమించేసిందే కొండంత గా మార్చేసారు.కొండ గెడ్డలు మూసి వేయడం వలన క్రింది పోలాలకు సాగునీరు రావడం లేదు.ప్రజలకు మేలు చేసె గెడ్డలను కూడా ఆక్రమించుకుంటు పోతే భవిష్యత్తు లో పెను ప్రమాదాలు సంభవిస్తాయి.ప్రభుత్వ గెడ్డ వాగు ఆక్రమణకు గురైనట్టు రెవెన్యూ సిబ్బందె చెబుతున్నప్పటికీ వాస్తవంగా ఇక్కడ చాలా మేరకు ప్రభుత్వ భూమిని కబ్జా చేసేసారు. వ్యసాయ బోరు వేసిన ప్రాంతం పూర్తిగా ప్రభుత్వ భూమి అయ్యి ఉన్నది.దీనిని తోలగించలేదు.పైగా దీనికి మోటారు బిగించి అరటి తోట వేసుకోని విచ్చలవిడిగా వాడుకుంటున్నారు.గతంలో హెచ్చరిక బోర్డులు పెట్టినవి తోలగించారు.మరలా పెట్టిన బోర్డులు మట్టితో కోట్టివేసారు.ఇటువంటి చర్యలు వలన భవిష్యత్తు లో భూ అక్రమణ దార్లకు భయం లెకుండా పోతుంది.కావున అధికారులు వెంటనే సమగ్రమైన ధర్యాప్తు జరిపి చట్ట పరమైన చర్యలు తీసుకోవాలని , కప్పేసిన గెడ్డలను తవ్వించాలని ప్రభుత్వ భూమిలో వేసిన బోరును వెంటనే తోలగించాలని అధికారులను కోరుతున్నట్లు వెంకన్న తెలిపారు.

## జడ్పీటీసీ రాధాస్వామిని పరామర్శించిన తలారి రంగయ్య

### చికిత్స అవసరాల నిమిత్తం 40,000/- రూపాయల ఆర్థిక సహాయం అందజేత





**అనంత పురం. మే 12 నవభూమి :**ఇటీవలే రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి బెంగళూరు నగరంలోని మణిపాల్ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న కుందుర్పి జడ్పీటీసీ రాధాస్వామిని వైసీపీ పీ ఏ సీ సభ్యులు, కళ్యాణదుర్గం సమన్వయకర్త తలారి రంగయ్య పరామర్శించారు.రోడ్డు ప్రమాదానికి గల కారణాలను రాధాస్వామిని అడిగి తెలుసుకున్నారు. డాక్టర్లతో తలారి రంగయ్య మాట్లాడి రాధాస్వామి ఆరోగ్య పరిస్థితిని తెలుసుకుని.. మెరుగైన వైద్యం అందించాలని సూచించారు.మెడికల్ బిల్లులో మినహాయింపు ఇవ్వాలని తలారి రంగయ్య కోరగా.. మణిపాల్ హాస్పిటల్ ఎండీ సానుకూలంగా స్పందించారు.అనంతరం రాధాస్వామి కుటుంబ సభ్యులతో తలారి రంగయ్య మాట్లాడి.. వైద్య అవసరాల నిమిత్తం 40,000/- రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేశారు.రాధాస్వామికి వ్యక్తిగతంగా, పార్టీపరంగా అన్నివిధాలా అండగా ఉంటామని తలారి రంగయ్య భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ల విభాగం అధ్యక్షులు బొమ్మయ్య, లీగల్ సెల్ ఉపాధ్యక్షులు హనుమంతరెడ్డి, కళ్యాణదుర్గం మండల కన్వీనర్ గోళ్ళ సూరి, మున్సిపల్ విభాగం అధ్యక్షులు దొడగట్ట మురళి, మల్లి, భీమప్ప పాల్గొన్నారు.

## గన్ని వీరాంజనేయులుకు పలువురు ప్రముఖులు శుభాకాంక్షలు




**దెందులూరు మే 12 నవభూమి:**ఏలూరు డిసిసిబి చైర్మన్ మరియు రాష్ట్ర ఏపీ కాబ్ చైర్మన్ గా నియమితులైన ఏలూరు జిల్లా పార్టీ అధ్యక్షులు గౌ "లిగన్ని వీరాంజనేయులులి ని భీమడోలు లో అయన స్వగృహం వద్ద కలసి శుభాకాంక్షలు తెలియజేసిన చింతలపూడినియోజకవర్గం నాయకులు లినందిగం సీతారామ తిలక్(బాబీ) ముసునూరి రాము బొల్లిన పుల్లారావు పాల్గొని శుభాకాంక్షలు తెలియజేశారు.

## గ్రామ గ్రామాన తెలుగుదేశం గ్రామ పార్టీ కమిటీలు



**దెందులూరు మే 12 నవభూమి** :ఏలూరు జిల్లా పెదవేగి రామసింగవరం గ్రామంలో తెలుగుదేశం పార్టీ గ్రామ కమిటీ నూతన సభ్యులను మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ బొప్పన సుధాకర్ మరియు సీనియర్ నాయకులు క్లస్టర్-3 ఇంచార్జి శ్రీ తాత సత్యనారాయణ . గ్రామ సర్పంచ్ శ్రీ అడపా శ్రీనివాసరావు . ఎంపీటీసీ సభ్యులు శ్రీ గుర్రం మాధవరావు .యూనిట్ ఇంచార్జ్ శ్రీ అడపా రాఘవ.గ్రామ పార్టీ అధ్యక్షులు శ్రీ పారేపల్లి రాజు మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుల సమక్షంలో గ్రామ సచివాలయంలో నూతన కమిటీ నీ ఎన్నుకోవడం జరిగినది. గ్రామ తెలుగుదేశం పార్టీ నూతన అధ్యక్షులుగా దొంగల శ్రీకాంత్ , ఉపాధ్యక్షులుగా జొన్నకూటి శ్రీరామ్ కృష్ణ ,ప్రధాన కార్యదర్శిగా సొంటి రాంబాబు లను అందరి సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది.ఈ ఎన్నికకు సహకరించిన ప్రతి తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు,నాయకులకు ధన్యవాదాలు తెలియజేస్తూ ఏకగ్రీవంగా ఎన్నుకోబడిన ఈ నూతన గ్రామ కమిటీ సభ్యులకు యూనిట్ ఇంచార్జి అడపా రాఘవ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

## పోతునూరు గ్రామ పార్టీ అధ్యక్షుడు కార్యదర్శులుగా నున్న లక్ష్మణ్, కార్యదర్శిగా తోట సురేష్ నియామకం



**దెందులూరు మే 12 నవభూమి:** మండలంలోని మేజర్ గ్రామపంచాయతీ అయిన పోతునూరు గ్రామ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులుగా నున్న లక్ష్మణ్, తెలుగుదేశం పార్టీ కార్యదర్శిగా తోట సురేష్, మరియు కమిటీ నూతనంగా ఎన్నికయింది. ఈ సందర్భంగా నూతన గ్రామపట్ట అధ్యక్షులు కార్యదర్శులు ఎంపికైన నున్న లక్ష్మణ్ తోట సురేష్ లు మాట్లాడుతూ గ్రామ పార్టీ బలోపేతానికి పూర్తిస్థాయిలో పనిచేస్తామని పార్టీ లో అందర్నీ కలుపుకుని పార్టీ అభివృద్ధికి కృషి చేస్తామని వారు అన్నారు. ఈ సందర్భంగా దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాగంటి నారాయణ ప్రసాద్, కొత్త సాంబశివరావు, బొడ్డేటి మోహన్ బాబు, చలసాని రాంబాబు, ఉన్నారు.

## వైఫల్యాలను కప్పి పుచ్చుకోవడానికి

# మాజీ ఎమ్మెల్యే తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై నింద వేస్తున్నారు

◆ లింగమయ్య హత్య వెనుక ఉన్న దుర్మార్గుల గురించి మాట్లాడరు.. ◆ హత్య కేసులో నిందితులను పట్టుకోవడంలో పోలీసుల ఇన్విస్టిగేషన్ విఫలమైందనే విషయాన్ని మాట్లాడరు.. ◆ చెన్నేకొత్తపల్లి పోలీస్‌స్టేషన్‌కు హాజరై పోలీసులకు వివరణ ఇచ్చిన తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి





**అనంత పురం మే 12 నవభూమి :**గత నెల 8న మా అధినేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రామగిరి మండలం పాపిరెడ్డిపల్లి పర్యటన సందర్భంగా హెలిక్యాప్టర్ ల్యాండింగ్ విషయంలో నాపై కేసు నమోదైంది. ఆ కేసులో అరెస్ట్ చేయొద్దని, 41 నోటీసు జారీ చేసి వివరణ తీసుకోవాలని హైకోర్టు ఆదేశించింది. అందులో భాగంగా ఈరోజు పోలీస్‌స్టేషన్‌కు వచ్చాను. పోలీసులు దాదాపు 102 ప్రశ్నలు అడిగారు. నా పరిధిలోని అంశాలన్నింటికీ సమాధానాలు చెప్పాను. వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి భద్రత విషయంలో రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరించింది. దీనిపై మా పార్టీ నాయకత్వం జెడ్ కేటగిరి భద్రత కల్గిన నాయకుడికి పోలీసులు భద్రత కల్పించడంలో చెందిన వైఫల్యాలను కేంద్ర ప్రభుత్వం, సుప్రీం కోర్టు దృష్టికి తీసుకెళ్లాలని భావించారు. ఈ నేపథ్యంలో ఈ ఘటనలో మా కూటమి ప్రభుత్వం, పోలీసుల వైఫల్యం లేదని తోపుదుర్తి ప్రకాష్ రెడ్డి రెచ్చిగొట్టి జనాలను సమీకరించడంతోనే ఈ ఘటన జరిగినట్లు తనపై కేసు నమోదు చేశారు. పోలీసుల భద్రతా వైఫల్యాలను కప్పిపుచ్చుకోవడానికి నింద తోపుదుర్తి ప్రకాష్ రెడ్డిపై వేయాలని చూస్తున్నారు. హెలిప్యాడ్ ఏర్పాటు కాని, హెలిక్యాప్టర్ ల్యాండింగ్ విషయం కాని పరిమిషన్ అడిగింది నేను కాదు. అనుమతి ఇస్తూ అడ్రస్ చేసింది నాకు కాదు. హెలిప్యాడ్‌లోకి పలానా వారిని పంపాలని అనుమతి కోరింది నేను కాదు. నేను ముందురోజు హెలిప్యాడ్ నిర్మాణాన్ని పర్యవేక్షించింది లేదు. ఎంత జనం వస్తారనే అంచనాపై ఇంటిలిజెన్స్, ఎస్‌బి అధికారుల నుంచి నివేదిక తెప్పించుకుని బారికేడ్ల చుట్టూ భద్రతను ఏర్పాటు చేయాల్సింది పోలీసు అధికారులు. ప్రజలు బారికేడ్లు దాటుకుని రాకుండా అడ్డుకోవాల్సిన బాధ్యత పోలీసులది. వారి వైఫల్యాలను ప్రజలు, ప్రతిపక్షాలు ఎత్తి చూపిస్తుండడంతో ప్రకాష్‌రెడ్డిపై నెపం నెడుతున్నారు. ఇదీ జిల్లాలో పోలీసు అధికారుల తీరు. డిఎస్‌పి నాకు మైకు ఇచ్చి జనాలను కంట్రోల్ చేయమని కోరితే...మైకు తీసుకుని పదేపదే ప్రజలకు విజ్ఞప్తి చేశాను. హెలిప్యాడ్ వైపునకు ఎవరూ వెళ్లొద్దని, నేను రోడ్డుపైనే కూర్చుంటున్నానని మీరందరూ ఇక్కడే కూర్చోవాలంటూ విజ్ఞప్తి చేశాను. అర్ధగంట పాటు ప్రజలను కంట్రోల్ చేశాను. బారికేడ్ల వైపు వస్తే హెలిక్యాప్టర్ ల్యాండింగ్ అయ్యేందుకు ఇబ్బందులు వస్తాయంటూ విజ్ఞప్తి చేశాను. పలు టీవిలులింగమయ్య హత్య ఘటనను మరిచిపోయే విధంగా దీనిపై ప్రచారం చేస్తున్నాయి. లింగమయ్య హత్య వెనుక ఉన్న దుర్మార్గుల గురించి మాట్లాడరు. హత్య కేసులో నిందితులను పట్టుకోవడంలో పోలీసుల ఇన్విస్టిగేషన్ విఫలమైందనే విషయాన్ని మాట్లాడరు. ఒక మనిషి ప్రాణం లెక్కలేదు మీ మీడియాకు. బారికేడ్లు బలహీనంగా ఉన్నాయి, ప్రకాష్‌రెడ్డిని అరెస్ట్ చేయాలి, ప్రకాష్‌రెడ్డి అక్కడ తిరుగుతున్నాడు, ఇక్కడ తిరుగుతున్నాడంటూ ప్రచారం చేస్తారా? సిగ్గు అనిపించలేదా? ఏమి సమాజం ఇది. ఒక పేద రైతును అగ్రకుల దుహంకారంతో హత్య చేస్తే ఖండించాల్సిన మీడియా ఏమి బాధ్యత వహిస్తోంది. లింగమయ్య హత్య హంతకులను పట్టుకోవాలనే విషయాన్ని మరిచిపోయి, మరోవైపు జనాలు చొచ్చుకువచ్చి జగన్ ప్రాణాల మీదకు వచ్చిన సంఘటనలను మరిచిపోయి హంతకులకు దోహదపడేలా ప్రచారాలు చేయడం బాధాకరం.

## అర్జీదారులు పదేపదే ఒక సమస్యపై

# అధికారులు వద్దకు రాకుండా పరిష్కార మార్గం చూపాలి



**అమలాపురం. మే12.( నవభూమి ప్రతినిధి ):**ప్రజా సమస్యల పట్ల సానుకూలంగా స్పందించి గ్రీవెన్స్ కార్యక్రమంలో అందే అర్జీలను రీ ఓపెన్ కు ఆస్కారం లేకుండా పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అధికారి బిఎల్ఎన్ రాజకుమారి అధికారులను ఆదేశించారు. సోమవారం అమలాపురం కలెక్టర్ కార్యాలయం లోని గోదావరి భవన్ నందు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ బిఎల్ఎన్ రాజకుమారి పిడి డ్వామా మధుసూదన్ స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కృష్ణమూర్తి, జి ఎస్ డబ్ల్యు ఎస్ ఇన్చార్జి నోడల్ ఆఫీసర్ ఎస్ టి వి రాజేశ్వరరావు కలెక్టరేట్ ఏఓ విశ్వేశ్వరరావు అర్జీదారుల నుండి సుమారుగా 215 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిర్వహి స్తున్న ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమంలో అందిన అర్జీలను నిర్ణీత గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలన్నారు. జిల్లా అధికారులందరూ గ్రీవెన్స్ అర్జీలపై ప్రత్యేక దృష్టి సారించి తప్పకుండా వ్యక్తిగతంగా అర్జీలను ఓపెన్ చేసి చూడాలన్నారు. వచ్చిన ప్రతి అర్జీని క్షుణ్ణంగా పరిశీలించి అవగాహన చేసుకోవడం, క్షేత్రస్థాయిలో అర్జీదారుని వద్దకు వెళ్లి సమస్య గురించి మాట్లాడడం, సమస్యను పరిష్కరించలేని పక్షంలో అందుకు గల కారణాలను అర్జీదారులకు వివరించే విధంగా సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలన్నారు. రాష్ట్రస్థాయిలో ఆడిట్ టీములు అర్జీదారులకు ఫోన్ చేసి అర్జీల పరిష్కారం పై సంతృప్తి చెందారా లేదా అన్న విషయాన్ని అడిగి తెలుసుకుంటున్నారని.. అర్జీదారుడు సంతృప్తి చెందేలా సమస్యలను పరిష్కరించాలని డిఆర్ఓ ఆదేశించారు. మండల, డివిజన్ స్థాయిలో కూడా గ్రీవెన్స్ కార్యక్రమాన్ని నిర్వహించడం జరుగుతోందని.. సుదూర ప్రాంతాల నుంచి వచ్చే ప్రజలు జిల్లా కేంద్రానికి రావలసిన అవసరం లేకుండా ఆయా మండల , డివిజన్ కేంద్రాలలో అర్జీలను సమర్పించి పరిష్కార మార్గాలు పొందొచ్చున్నారు.ఈ కార్యక్రమంలో సమగ్ర శిక్ష ఏపీసి డి మమ్మీ, జిల్లా వ్యవసాయ అధికారి బోసుబాబు, డిసిహెచ్ఎస్ కార్తీక్, డిఎంహెచ్ఓ దుర్గారావు దొర , డిపిఓ శాంత లక్ష్మి, జిల్లా పరిశ్రమల కేంద్రం జనరల్ మేనేజర్ టి.ప్రసాద్, ఎస్ ఈ పిఆర్ రామకృష్ణారెడ్డి , జిల్లా పౌరసరఫరాల అధికారి ఉదయభాస్కర్ జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## యానాది మత్స్యకారులకు

# న్యాయం చేయడానికి చర్యలు చేపట్టాలి

**జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి**





**బాపట్ల - నవభూమి :** బాపట్ల , రేపల్లె బొబ్బర్లంక యానాది మత్స్య కారులకు న్యాయం చేయడానికి చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ లో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ బొబ్బర్లంక యానాది మత్యకార కుటుంబా లకు చెందినవారు తమ కుటుంబాలను వెట్టి చాకిరీ నుండి ముక్తి చేయాలని కోరుతూ అర్జీలు ఇచ్చారన్నారు. యానాది మత్స్యకార కుటుంబాలకు చెందిన మైనర్లను, చిన్న పిల్లలను కూలి పనులు తీసుకువెళ్లి వెట్టి చాకిరీ చేయిస్తున్నారని తమకు సరైన కూలీలు, వసతులు కల్పించడం లేదని వారు తెలియ జేశారన్నారు. రేపల్లె రెవెన్యూ డివిజనల్ అధికారి, డివిజనల్ పోలీసు అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించి చర్యలు తీసుకో వాలన్నారు. రేపల్లె డివిజన్ పరిధిలో యానాది మత్స్యకారుల కుటుంబాలకు వేట నిషేధ వృత్తిని ఇవ్వడం లేదని అధికారులు జాబితాలో తమ పేర్లు లేవని చెబుతున్నారని తమకు న్యాయం చేయాలని తెలియజేశారన్నారు. ఈ విషయంపై మత్స్యశాఖ అధికారులు విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని ఆయన వారిని ఆదేశించారు. గ్రామ సచివాలయా లలో డిజిటల్ అసిస్టెంట్లు వసూలు చేస్తున్న నీటి పన్ను సేవల వసూళ్లు జమ చేసే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులకు చెప్పారు. గ్రామాల్లో డీజిల్ అసిస్టెంట్లు ప్రజల నుండి వసూలు చేసిన సొమ్మును జమ చేయకుండా దుర్వోనియోగం చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. జిల్లాలో గృహ నిర్మాణశాఖ ద్వారా లబ్ధిదారులకు గృహాలు మంజూరు చేయడానికి అవసరమైన కులము, ఆదాయము, పొజిషన్ సర్టిఫికెట్లను తాసిల్దారు లు మంజూరు చేయా లని ఆయన చెప్పారు. జిల్లాలో పి 4 కార్యక్రమంలో ఉత్సాహం ఉన్న మార్గదర్శకులను ఎంపిక చేయాలని ఆయన చెప్పారు. మండల పరిషత్ అభివృద్ధి అధికారులు మార్గదర్శకులను ఎంపిక చేసే ప్రక్రియను సోమవారంలోగా పూర్తి చేయాలని ఆయన ఆదేశించారు. మార్గదర్శకుల ఎంపిక విధానంపై డివిజనల్ అభివృద్ధి అధికారులు, డిప్యూటీ సి.ఇ.ఓలు సమీక్ష చేయాలని ఆయన చెప్పారు. జిల్లాలో వ్యవసాయ సీజను ముగిసినందు న నూరుశాతం రైతులు నుండి నీటి పన్ను వసూలు చేయాలని ఆయన రెవెన్యూ డివిజన్ అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లాలో సరైన రైతులకు పురుగు మందులు పంపిణీ చేయడానికి అవసరమైన ఆన్లైన్ ఈ పాస్ మిషన్లను ఎరువులు, పురుగు మందుల డీలర్లకు జిల్లా కలెక్టర్ పంపిణీ చేశారు. అనంతరం రాష్ట్ర గవర్నర్ చేతుల మీదుగా ఉత్తమ కలెక్టర్ అవార్డు తీసుకున్న జిల్లా కలెక్టర్ జె.వెంకటమురళిని జిల్లా అధికారుల సంఘం ఈ సందర్భంగా సన్మానించారు. రెడ్ క్రాస్ సంస్థ ద్వారా విరాళాలు సేకరించిన 24 వేల రూపాయల ను నారాయణ బట్టు జిల్లాకలెక్టర్ కు అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా రెవెన్యూ అధికారి జి. గంగాధర్ గౌడ్, బాపట్ల రెవిన్యూ డివిజనల్ అధికారి పి.గ్లోరియా, జాతీయ రహదారుల భూసేకరణ డిప్యూటీ కలెక్టర్ లవన్న, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీనివాసరావు, డ్వామా ప్రాజెక్ట్ డైరెక్టర్ విజయలక్ష్మి ,జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి విజయమ్మ , జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి రాజ్ దిబోరా, జిల్లామహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి రాధామాధవి, జిల్లా రవాణా శాఖ అధికారి పరంధామ రెడ్డి,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామ కృష్ణ, జిల్లా సహకార శాఖ అధికారి శ్యామ్ సన్, జిల్లా పంచాయతీ అధికారి ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.





## అమలాపురం అభివృద్దే నా లక్ష్యం: ఎమ్మెల్యే ఆనందరావు





**అమలాపురం .మే 11.(నవభూమి ప్రతినిధి):**అమలాపురం అభివృద్ధి తన లక్ష్యమని ఎమ్మెల్యే అయితా బత్తుల ఆనందరావు అన్నారు.అమలాపురం నుండి బొబ్బర్లంక రహదారి కిమీ . వన్ బై పది నందు మైనర్ బ్రిడ్జి నిర్మాణం (ఈదరపల్లి వంతెన), ఈదరపల్లి బ్రిడ్జి నుండి ముక్కామల లాకు రహదారి కి మీ రెండు బై రెండు నందు మైనర్ బ్రిడ్జి నిర్మాణ పనులకు సోమవారం టిడిపి ఎంపి కూటమి నాయకులతో కలసి భూమి పూజ చేశారు. నాలుగు కోట్ల తో చేపట్టే ఈ పనులు రహదారులు, భవనాల శాఖ తొమ్మిది నెలల్లో పూర్తి చేస్తోందన్నారు. మరో అయిదు వంతెన ల నిర్మాణ పనులు కుడా వచ్చే ఏడాది చెపడతామన్నారు. అమలాపురం పట్టణం 63 అడుగులు వెడల్పు చేయడానికి 80 కోట్లు రూపాయలు అవసరమని నిధులు మంజూరు కాగానే పనులు మొదలు పెట్టడం జరుగు తుంద న్నారు. అమలాపురం పార్లమెంట్ సభ్యుడు గంటి హరీష్ మా దుర్ మాట్లాడుతూ అమలాపురం అభివృద్ధిలో తన వంతు కృషి చేస్తాను అన్నారు. అభివృద్ధికి అవసరమైన నిధులు రాబట్టి అంబేద్కర్ కోనసీమ జిల్లాను రాష్ట్రంలోనే అన్ని వసతులు గల జిల్లాగా అభివృద్ధి పరుస్తామన్నారు.ఈ కార్యక్రమంలో డిసిఎంఎస్ అధ్యక్షులు పెచ్చేట్టి చంద్రమౌళి, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మెట్ల రమణ బాబు, నల్లా పవన్ పొల మూరి ధర్మపాల్ బండారు వెంకటేశ్వరరావు అధికారి జయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## వైసిపి ఆధ్వర్యంలో సింధూర్‌లో అమరుడైన మురళీనాయక్‌కు నివాళులు



**అమలాపురం. మే12.( నవభూమి ప్రతినిధి) :**అంబేద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం గడియార స్తంభం సెంటర్ లో ఆపరేషన్ సిందూర్ లో అమరుడైన అగ్నివీర్ జవాన్ శ్రీ మురళీ నాయక్ కు వైసిపి శ్రేణులు సోమవారం ఘనంగా నివాళులు అర్పించారు. రాష్ట్ర మాజీ మంత్రివర్యులు పినిపే విశ్వరూప్ నాయకత్వంలో మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి శ్రద్ధాంజలి ఘటించారు. భరతీయు లందరిని రక్షించేందుకు ప్రాణాలర్పించిన మహెూన్నత వ్యక్తి అని పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో రాజ్యసభ సభ్యులు పిల్లి సుభాష్ చంద్రబోస్ . జక్కంపూడి విజయలక్ష్మి. జిల్లా పార్టీ అధ్యక్షులు జగ్గి రెడ్డి . నియోజకవర్గ కోఆర్డినేటర్లు డాక్టర్ శ్రీకాంత్ గొల్లపల్లి సూర్య రావు గన్నవరపు శ్రీనివాసరావు . పిల్లి సూర్య ప్రకాష్ లు. మాజీ ఎం.పి అనురాధ మాజీ ఎం.ఎల్.ఏ రాజేశ్వరిదేవి జడ్పీ చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ మున్సిపల్ చైర్మన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి చెల్లుబోయిన శ్రీనివాసరావు. మట్టపర్తి నాగేంద్ర సంసాని నాని తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప రాజు గూడెంలో గంగానమ్మ తల్లిని దర్శించుకున్న ఎమ్మెల్యే రోషన్ బాబు





**దెందులూరు మే 12 నవభూమి** :చింతలపూడి శాసనసభ్యులు సొంగ రోషన్ బాబు లింగపాలెం మండలం అయ్యప్పరాజు గూడెం గ్రామంలో పర్యటించారు. యాదవ సంఘం నాయకులు తెలుగుదేశం పార్టీ యువ నేత పిల్లా శ్రీను, ఎస్సీ సెల్ నాయకులు పల్లి శ్రీను పలువురు నాయకులు కార్యకర్తలు అయ్యప్ప రాజు గూడెం గ్రామ పార్టీ నాయకులు కార్యకర్తలతో కలిసి గ్రామంలోని గంగానమ్మ గుడి ఆలయంలో అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అమ్మవారికి కుంకుమ పూజలు నిర్వహించి కొబ్బరికాయ కొట్టి అమ్మవారిని దర్శించుకున్నారు. చింతలపూడి శాసనసభ్యులు రోషన్ బాబుతో పాటు పలువురు యాదవ సంఘం నాయకులు టిడిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున కార్యక్రమంలో పాల్గొన్నారు.

నవభూమి
www.navabhoomi.in
8 | విజయవాడ
మంగళవారం
13,మే, 2025

# సైనికుల కోసం జనసేన ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు



**అరసవల్లి-నవభూమి** :ఆరోగ్యప్రదాత అరసవల్లి సూర్యనారాయణ స్వామివారి ఆలయంలో భారత సైనికుల కోసం జనసేన ఆధ్వర్యంలో ఆదివారం ప్రత్యేక పూజలు, హోమాలు నిర్వహించారు. పాలకొండ ఎమ్మెల్యే నిమ్మక జయకృష్ణ, సుడా చైర్మన్ కొరికాన రవికుమార్ ఆధ్వర్యంలో ఆలయ అనివెట్టి మండపంలో ఆలయ అర్చకులు, వేదపండితులు సూర్య నమస్కారా లు, సౌరహోమం, నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జయకృష్ణ మాట్లాడుతూ.. మనకోసం దేశ సరిహద్దుల్లో పోరాటం చేస్తున్న సైనికులు క్షేమంగా ఉండాలని, విజయంతో, చిరునవ్వుతో వెనక్కు రావాలని ఆకాక్షించారు. కార్యక్రమంలో తూర్పుకాపు కార్పొరేషన్ ఛైర్పర్సన్ పాలవలస యశస్వి, జనసేన పార్టీ జిల్లా అధ్యక్షుడు పిసిని చంద్రమోహన్, విజయనగరం జన సేన పార్టీ నాయకులు పత్తిగిల్లి వెంకటరావు, సంపత రావు, మండల లోకేష్, మారేష్, నారాయణరావు, నర్సిం గరావు, సాయి, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.జవాన్ల త్యాగం మరవలేం..దేశం కోసం తల పెట్టిన ఆపరేషన్ సిందూర్‌లో వీరమరణం చెందిన జ వాన్ల త్యాగం మరవలేమని మాజీ సైనికోద్యోగుల సంఘ అధ్యక్షుడు రామకృష్ణారెడ్డి అన్నారు. ఆదివారం యూకాంప్లెక్స్‌లో గల సైనికోద్యోగుల కార్యాలయంలో మాజీ సైనికోద్యోగులు మౌనం పాటి వీర జవాన్లకు నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి బీఎల్ నారాయణ, మాజీ సైనిక ఉద్యోగులు విశ్వనాథం రెడ్డి, సీఎస్ రెడ్డి, పట్నాయక్, మదన్‌మోహన్, ఎం.సాహు, మాధవ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే బాధ్యత మీదే

### టిడిపి కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి



**అనంత పురం మే 12 నవభూమి** :కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెల్లె బాధ్యత టీడీపీ కార్యకర్తలపై ఉందని ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి, మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి పేర్కొన్నారు. ఆమడగూరు టీడీపీ కమిటీ ఎంపికపై కార్యకర్తలతో నిర్వహించిన సమావేశంలో మాజీ మంత్రి డాక్టర్ పల్లె రఘునాథ్ రెడ్డి తో కలసి ఎమ్మెల్యే పల్లె సింధూర రెడ్డి మాట్లాడారు. టిడిపి ఎన్నికల కమిటీ లో ఎన్నికైన నూతన కమిటీ సభ్యులు స్థానిక సంస్థల ఎన్నికల్లో టిడిపిపార్టీ గెలుపుకు శాయ శక్తుల పని చేయాలని పిలుపునిచ్చారు. కూటమి అభ్యర్థుల గెలుపుకు ప్రతి ఒక్కరూ చిత్తశుద్ధితో పనిచేయాలని తెలిపారు. పార్టీకి పనిచేయని వారిని కమిటీలో దూరం పెడతామని అన్నారు. కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో ఏపీలో జరుగుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లే విధంగా టీడీపీ కార్యకర్తలు పనిచేయాలని సూచించారు. టిడిపి కార్యకర్తలకు సభ్యత్వం ఉంటే ప్రమాద సేవతో మరణిస్తే 5 లక్షల వరకు ప్రమాదం భీమా సౌకర్యం ఉందన్నారు. పార్టీలో పదవులు కావాలన్నా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేయాలన్న సభ్యత్వం తప్పనిసరి అని గుర్తు చేశారు. పార్టీకి పనిచేసిన వారికి భవిష్యత్తులో తగిన గుర్తింపుని ఇస్తామని పేర్కొన్నారు. పదవులు తీసుకున్న కార్యకర్తలు టిడిపి బలోపేతానికి పనిచేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆమడ టిడిపి మండల కన్వీనర్లు గోపాల్ రెడ్డి,జయ చంద్ర ,వలిపి శ్రీనివాసులు , రాష్ట్ర డైరెక్టర్ కాలే నాయక్ ,మార్కెట్ యార్డు మాజీ చైర్మన్ కృష్ణమూర్తి , ఎల్ఐసి నరసింహులు , వల్లేపు సోమశేఖర్ ,టిడిపి సీనియర్ నాయకులు కృష్ణారెడ్డి, రాజారెడ్డి,గాయత్రి, గోవిందు, శంకర్ నాయుడు, ,నాగేంద్ర ,భాస్కర్ , రమణ , నంజప్ప, కూటమి పార్టీల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


## నా భూమిని నాకు ఇప్పించండి.. సారూ

### బాధితుడు నన్నూరి కోటయ్య



**నెల్లూరు,మే 12,(నవభూమి)::** నెల్లూరు జిల్లాలోని జలదంకి మండలం పరిధిలో చోడవరం గ్రామంలో సర్వే నెంబర్ 166/4లో 0.96 సెంట్లు భూమి లో ప్రభుత్వ అసైన్మెంట్ భూమి ఉందని.. ఆ భూమిలో సాగు చేసుకుంటూ.. తను జీవనం సాగిస్తున్నానని,అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి దొంగ పత్రాలు సృష్టించి.. తను సాగు చేసుకుంటున్నాను భూమిలో వెళ్ళనీయకుండా అడ్డుకుంటున్నాడని.. ఈ విషయంపై ఎన్నోసార్లు అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన స్పందించలేదని.. మీడియా ముందు బాధితుడు నన్నూరి కోటయ్య వాపోయారు.నెల్లూరు నగరంలోని ప్రెస్ క్లబ్లో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చోడవరం గ్రామంలో సర్వేనెంబర్ 166/4లో 0.96 సెంట్లు అసైన్ మెంట్ భూమి మీద తనకు ప్రభుత్వ పట్టా వన్ బి, అడంగల్ పత్రాన్ని ప్రభుత్వం ఇచ్చిందని,ఆ భూమిలో సాగు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నానన్నారు.అదే గ్రామానికి చెందిన ఓ వ్యక్తి సుమారు 20 సంవత్సరాల క్రితం తన తండ్రి 20 సంవత్సరాల కింద అప్పు తీసుకున్నాడని,ఆ వ్యక్తి దగ్గర అగ్రిమెంట్ ఉన్నట్లు చెప్తూ తనను బెదిరిస్తున్నాడు అన్నారు.ఈ విషయంపై జలదంకి మండలం అధికారుల దృష్టికి తీసుకుని వెళ్లిన.. తనకు న్యాయం కాలేదు అన్నారు.ఇంకనైనా ఉన్నతాధికారులు స్పందించి.. తనపై దౌర్జన్యం చేస్తున్న వ్యక్తిపై చర్యలు తీసుకొని.. ఆ వ్యక్తి వల్ల తనకు ప్రాణహాని ఉందని.. తన పొలాన్ని కాపాడి.. ఆ వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కోరారు.

## అంబేద్కర్ రాజ్యాంగాన్ని విదేశాలు ఆహ్వానిస్తున్నాయి: జయంతి మహోత్సవంలో ఎమ్మెల్యే ఆనందరావు



**ఉప్పలగుప్తం ( నవభూమి)** ఉప్పలగుప్తం మండలం, మునిపల్లిలో జరిగిన అంబేద్కర్ జయంతి ఉత్సవాలలో పాల్గొని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గారి విగ్రహానికి గజమాల అలంకరణ గావించిన గౌరవ ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు ఈ కార్యక్రమంలో నిమ్మకాయల సూర్యనారాయణరావు, దేశం శెట్టి లక్ష్మీనారాయణ, డిబి లోక్ , అయితబత్తుల నాగమల్లేశ్వరరావు, ఎంపీటీసీ సభ్యుడు నిమ్మకాయల రాము, వైస్ ఎంపీపీ సాదె శ్రీనివాసరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు నిమ్మకాయల సూరి ప్రకాశరావు, అంబేద్కర్ కమిటీ సభ్యులు అంబేద్కర్ అభిమానులు మరియు తదితరులు పాల్గొన్నారు.

## నేడు జిల్లాకు లంక దినకర్ బాబు రాక



**బాపట్ల - నవభూమి** : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర 20 సూత్రాల కార్యక్రమం చైర్మన్ లంకదినకర్ బాబు మంగళవారం జిల్లాకు విచ్చేయుచున్నారని జిల్లా కలెక్టర్ జె. వెంకట మురళి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా పథకాల అమలు , పలు అభివృద్ధి కార్యక్రమాలపై ఆయన సమీక్ష నిర్వహిస్తారని తెలిపారు. ఈ సమీక్ష సమావేశం మంగళవారం ఉదయం 10:30 నిమిషాలకు స్థానిక కలెక్టరేట్లోని నూతన సమావేశం మందిరంలో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. జిల్లాలో 19 శాఖల పరిధిలో అమలు చేస్తున్న కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ఆయా శాఖల అధికారులు పూర్తి సమగ్ర సమాచారంతో కార్యక్రమమునకు హాజరు కావాలని జిల్లా కలెక్టర్ తెలిపారు.

# ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా చేపట్టాలి

◆ నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తీసుకుంటాం ◆ వీడియో కాన్ఫరెన్స్‌లో జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్


◆ ఉపాధి హామీ పథకం కింద కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేసేందుకు క్షేత్రస్థాయి అధికారులు బాధ్యతగా పనిచేయాలి



**అనంతపురం, మే 12 నవభూమి** :జిల్లాలోని అన్ని గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణ తప్పనిసరిగా చేపట్టాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, ఐ.ఏ.ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం సాయంత్రం అనంతపురం కలెక్టరేట్లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ నుంచి ఉపాధి హామీ పథకంపై డ్వామా పిడి, ఎంపీడీవోలు, ఏపీడీలు, ఏపీఎం, ఆయా శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా కలెక్టర్ సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాల్లో ఇంటింటి చెత్త సేకరణలో నిర్లక్ష్యం వహిస్తే సంబంధిత అధికారులపై చర్యలు తీసుకుంటామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి జిల్లా పర్యటనకు వచ్చినప్పుడు ఛాయాపురం గ్రామంలో ఇంటింటి చెత్త సేకరణ చేయడం లేదని రాష్ట్ర ముఖ్యమంత్రికి ప్రజలు తెలియజేయడం జరిగిందని, చెత్త సేకరణపై రాష్ట్ర ముఖ్యమంత్రి చాలా సీరియస్ గా ఉన్నారని, రాష్ట్రంలో పరిశుభ్రత, స్వచ్ఛతపై విప్లవం జరుగుతోందన్నారు. పంచాయతీ సెక్రటరీలు, ఈఓఆర్డీలు ఇంటింటి చెత్త సేకరణ ప్రతి గ్రామంలోనూ జరిగేలా బాధ్యత వహించాలన్నారు. గ్రామస్థాయి అధికారులను కంట్రోల్ లో పెట్టుకోవాలని, వారు ఖచ్చితంగా పని చేసేలా చూడాలని ఎంపీడీఓలను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకు వ్యతిరేకంగా పనిచేయరాదని, ఇంటింటి నుంచి చెత్త సేకరణ చేయకపోతే కఠిన చర్యలు చేపట్టాల్సి ఉంటుందన్నారు.జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పనుల్లో ఎప్పటికప్పుడు పురోగతి చూపించాలని, కేటాయించిన లక్ష్యం మేరకు పనులను పూర్తి చేయాలన్నారు. సిసి రోడ్లు మే 15 నాటికి పూర్తి చేయాలని, బీటీ రోడ్లను ఈనెలాఖరుకు పూర్తిగా చేపట్టాలన్నారు. పంచాయతీరాజ్ ఏఈలు బీటీ రోడ్లకు సంబంధించిన పెండింగ్ గ్రౌండింగ్ పూర్తి చేయడంపై దృష్టి పెట్టాలని, నిర్లక్ష్యం వహించరాదన్నారు. సిసి డ్రైన్స్ కు సంబంధించి పురోగతి తక్కువగా ఉందని, వేగవంతంగా చేపట్టాలని ఆదేశించారు. పల్లె వనాలు, నాడార్ పిట్స్, పెరీనియం ఫాడర్, 90 డేస్ హౌసింగ్, హైడెన్ సిటీ ప్లాంటేషన్, డైలీ లేబర్ టర్నవుట్, వేజ్ సీకర్స్, బడ్జెట్ టర్నవుట్, ఫారంపాండ్స్, పల్లె పుష్కరిణి- అమృత్ సరోవర్, మినీ అమృత్ సరోవర్, రూఫ్ టాఫ్ వాటర్ హార్వెస్టింగ్ స్ట్రక్చర్, జల్ సంచాయ్ జన్ భాగీదరి, తదితర అంశాలకు సంబంధించి పెండింగ్ ను వెంటనే పూర్తిచేసి లక్ష్యాలను చేరుకో వాలన్నారు. ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో ఆరు ఫారంపాండ్స్ లను గ్రౌండ్ చేసి ఈనెలాఖరుకి పూర్తి చేయాలని ఆదేశించారు. డైలీ లేబర్ టర్నవుట్, వేజ్ సీకర్స్, బడ్జెట్ టర్నవుట్ కు సంబంధించి రోజువారీగా నివేదిక అందించాలన్నారు. వేసవికాలంలో పనులు ఎక్కువగా జరిగే అవకాశం ఉంటుందని, తక్కువగా చేయరాదని, ఉపాధి పనులను అధికంగా చేపట్టాలన్నారు.లిఈ వీడియో కాన్ఫరెన్స్ లో డ్వామా పిడి సలీమ్ భాష, పశుసంవర్ధక శాఖ జెడి వెంకటస్వామి, హౌసింగ్ పిడి శైలజ, ఆర్డబ్ల్యుఎస్ ఎస్ఈ సురేష్, పంచాయతీరాజ్ ఈఈ, ఆయా శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు

# ధాన్యం సేకరణ జరగాలి



జిల్లా కలెక్టర్ వెంకట మురళి

**బాపట్ల - నవభూమి** : రైతుల నుంచి లక్ష్యం మేరకు ధాన్యం సహకరించాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి ఆదేశించారు. ధాన్యం సేకరణపై అనుబంధశాఖల అధికారులు, రైస్ మిల్లర్ల అసోసియేషన్ ప్రతినిధులతో సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయంలో ఆయన సమావేశం నిర్వహించారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యం మేరకు ధాన్యం సేకరణ జరగాలని కలెక్టర్ చెప్పారు. జిల్లాలో ధాన్యం అధికంగా సాగుతున్న నేపథ్యంలో 30 వేల మెట్రిక్ట్ టన్నులు ధాన్యం సేకరించాలని ప్రభుత్వం లక్ష్యాలను ఇచ్చిందన్నారు. ప్రస్తుతం జిల్లాలో 4,038 మంది రైతుల నుంచి 25,300 మెట్రిక్ టన్నుల ధాన్యం సహకరించామన్నారు. అకాల వర్షం హెచ్చరికల నేపథ్యంలో రైతులు ఆందోళన చెందుతున్నారన్నారు. రైతులకు నష్టం జరగకుండా వెంటనే రైతుల నుంచి ధాన్యం సేకరించాలని ఆదేశించారు. సేకరించిన ధాన్యాన్ని జిల్లాలోని ఆరు గోదాములలో నింపాలన్నారు. జిల్లా వ్యాప్తంగా 70 రైస్ మిల్లులు ఉన్నాయన్నారు. ప్రస్తుతం 30 మిల్లులులో ఫోర్టీ ఫైడ్ రైస్ ఉత్పత్తి చేస్తున్న నేపథ్యంలో వాటి నుంచి మాత్రమే సేకరిస్తున్నట్లు చెప్పారు. మిగిలిన చోట బ్యాంకు గ్యారెంటీ లేక సేకరించడం లేదన్నారు. ప్రస్తుతం తమ్మవరంలో 15 వేల మెట్రిక్ టన్నుల సామర్థ్యం ఉన్న గోదాము ఖాళీగా ఉందన్నారు. ప్రస్తుతం సేకరించే ధాన్యాన్ని ఆ గోదాములో నిల్వ చేయడానికి అవకాశం ఉందన్నారు. ప్రస్తుతం అన్ని ప్రాంతాల నుంచి సేకరించి ధాన్యాన్ని తమ్మవరం గోదాముకు తరలించాలన్నారు. ప్రతిరోజు 3000 మెట్రిక్ టన్నులకు తగ్గకుండా ధాన్యం సేకరణ చేపట్టాలని అధికారులు, మిల్లర్ల యజమానులను ఆయన ఆదేశించారు. గోదాములకు ఇచ్చిన పరిమితులను తొలగించి విస్తృతంగా సేకరించాలన్నారు. ఈ క్రమంలో పిడిఎఫ్ బియ్యం సేకరణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ మార్గదర్శకాలను పక్కాగా అమలు చేయాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో పౌర సరఫరాల సంస్థ జిఎం పి శ్రీనివాసరావు, పౌర సరఫరాల శాఖ అధికారి విలియమ్స్, జిల్లా వ్యవసాయశాఖ అధికారి రామకృష్ణ, డి సి ఓ శ్యాంసన్, రైస్ మిల్లర్ల యజమానులు, తదితరులు పాల్గొన్నారు.

### విపత్తు నిర్వహణ, పర్యవేక్షణపై

# అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలి



**బాపట్ల - నవభూమి** : విపత్తు నిర్వహణ, పర్యవేక్షణపై అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ జె వెంకట మురళి తెలిపారు. విపత్తు నిర్వహణ పర్యవేక్షణపై జిల్లా, డివిజన్, మండల, గ్రామ, వార్డు సచివాలయాల స్థాయిలో ప్రభుత్వ ఉద్యోగులందరికీ శిక్షణా కార్యక్రమం సోమవారం స్థానిక కలెక్టర్ క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్ విధానంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. విపత్తు సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉంటే ప్రాణ నష్టాన్ని నివారించగలమని కలెక్టర్ చెప్పారు. రానున్న వర్షాకాలంలో విపత్తు నిర్వహణపై తీసుకోవాల్సిన జాగ్రత్తలను ప్రజలకు వివరించాలన్నారు. బాపట్ల జిల్లాకు అకాల వర్షం, ఉరుములు మెరుపులు పిడుగులు పడే అవకాశం ఉన్నందున ప్రజలు జాగ్రత్తగా ఉండాలన్నారు. జూన్ నుంచి డిసెంబర్ వరకు రెండు పర్యాయాలు తుపాను వచ్చే అవకాశం ఉందన్నారు. కృష్ణానది వరద విపత్తు రానున్న పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలన్నారు. పిడుగులు పడుతున్న సమాచారాన్ని 30 నిమిషాల ముందే ఆంధ్రప్రదేశ్ పర్యావరణ విపత్తు నిర్వహణ సంస్థ నుంచి అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా ప్రజల మొబైల్ ఫోన్లకు సమాచారం ఇస్తున్నామన్నారు. అందించిన సమాచారంతో ప్రజలు తమ ప్రాణాలను రక్షించుకోవడానికి అవగాహన కల్పించాలన్నారు. సమాచారం అందిన వెంటనే సచివాలయాల పరిధిలో ప్రజలను చైతన్య పరచడం ద్వారా ఎంతో మేలు జరుగుతుందన్నారు. తుపాను సమయంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన పలు సూచనలు చేశారు. అవగాహనతోనే విపత్తు నుంచి ప్రాణాలు రక్షించుకోగలమని ఏపీ ఎస్ డి ఎం ఏ సాంకేతిక నిపుణులు బస్వంత్ చెప్పారు. ప్రజలను అప్రమత్తం చేయడానికే విపత్తు సమాచారాన్ని ఎప్పటికప్పుడు ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. ఎస్ఎంఎస్, వాయిస్ రికార్డ్ ద్వారా సమాచారం అందిస్తున్నామన్నారు. ఇలాంటి సమాచారం ద్వారా ప్రజలు ముందస్తుగా ఏం చర్యలు తీసుకోవాలి, ఎలాంటి జాగ్రత్తలు పాటిస్తే ప్రమాదం నుంచి తప్పించుకోగలమని విషయాలపై అవగాహన కల్పించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి జి గంగాధర్ గౌడ్, జిల్లా అధికారులు డివిజన్, మండల, గ్రామ స్థాయి అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎప్పుడు ఫినిష్ చేస్తారో?

**వజ్రపుకొత్తూరు-నవభూమి:**వజ్రపుకొత్తూరు మండలంలోని నువ్వలరేవు-మంచినీళ్లపేట సముద్ర తీరంలో చేపడుతున్న ఫిష్ ల్యాండింగ్ పనులు నత్తనడకన సాగుతున్నాయి. పనులు ప్రారంభించి ఐదేళ్లు గడుస్తున్నా ఇంకా 30శాతం కూడా పూర్తికాలేదు. గత వైసీపీ ప్రభుత్వం నిధులను విడుదల చేయకుండా జాప్యం చేయడంతో పనులు ముందుకు కదల్లేదు. దీంతో ప్రస్తుత ప్రభుత్వంపైనే మత్స్యకారులు ఆశలు పెట్టుకున్నారు.ఇదీ పరిస్థితి..సముద్రంలో వేటాడిన చేపలను నిల్వ ఉంచి, డిమాండ్ ఉన్న సమయంలో మంచి ధరకు వాటిని అమ్మకాలు చేసుకునేందుకుగాను నువ్వలరేవు- మంచినీళ్లపేట తీరంలో ఫిష్ ల్యాండింగ్ నిర్మాణానికి గత వైసీపీ ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. 2020 జూన్‌లో అప్పటి మంత్రి హోదాలో సీదిరి అప్పలరాజు భూమిపూజ చేశారు. రూ.11.95కోట్లు వ్యయంతో ఏడాదిన్నరలోపే పనులు పూర్తి చేసి, మత్స్యకారులకు అప్పగిస్తామని హామీ ఇచ్చారు. ఈ మేరకు కాంట్రాక్టర్ పనులు ప్రారంభించాడు. అయితే, బిల్లుల కోసం అధికారుల చుట్టూ తిరిగినా ఫలితం లేకపోవడంతో పనులను నిలిపేశాడు. ఫిష్ ల్యాండింగ్‌ను జట్టీగా మార్చేందుకు ప్రతిపాదనలు చేస్తున్నామని, అందువలనే పనులు ఆలస్యమవుతున్నట్టు వైసీపీ నాయకులు కొత్తభాష్యం చెప్పడం మొదలు పెట్టారు. ఈ లోగా నిర్మాణ వ్యయం పెరిగింది. దీంతో రూ.13.95 కోట్లకు అంచనా వ్యయం పెంచుతూ అధికారులు ప్రతిపాదనలు చేశారు. ఇప్పటివరకు వాటికి సంబంధించి నిధులు మంజూరు కాలేదు.ప్రభుత్వంపైనే ఆశలుప్రస్తుతం 30శాతం పనులు జరిగాయి. మిగిలిన పనులు జరగాలంటే అంచనావ్యయం పెంచాలని అధికారులు చెబుతున్నారు. అప్పుడే ఫిష్ ల్యాండింగ్ నిర్మాణం పూర్తి చేయగలమని మత్స్యశాఖ డీడీ సత్యనారాయణ అంటున్నారు. పనులు పూర్తికాకపోవడంతో ఉప్పుటేరు ఒడ్డున బోట్లు నిలిపి ఉంచుతున్నట్లు మత్స్యకారులు చెబుతున్నారు. సముద్రంలో వేటాడిన చేపలను ఒడ్డుకు చేర్చాలంటే మధ్యలో ఉన్న ఉప్పుటేరు దాటి రావాల్సి వస్తుందని, దీంతో సముద్రపు ఒడ్డునే తక్కువ ధరకు అమ్మకాలు చేయాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఫిష్ ల్యాండింగ్ నిర్మాణంతో తమ సమస్యలు తీరుతాయని, ప్రభుత్వం స్పందించి పనులు పూర్తి చేయాలని మత్స్యకారులు కోరుతున్నారు.పనులు పూర్తి చేస్తాంనిధుల కేటాయింపు జరగకపోవడంతో ఫిష్ ల్యాండింగ్ పనులు ఆలస్యమయ్యాయి. ప్రస్తుతం నిర్మాణ వ్యయం పెరిగింది. అంచనావ్యయాన్ని రూ.11.95 కోట్లు నుంచి రూ.13.95 కోట్లుకు పెంచుతూ ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపించాం. నిధులు విడుదలయితే పనులు పూర్తి చేస్తాం.వైసీపీ ప్రభుత్వమే కారణంగత వైసీపీ ప్రభుత్వం నిధులను సకాలంలో విడుదల చేయకపోవడంతో ఫిష్ ల్యాండింగ్ పనులు పూర్తికాలేదు. కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించకపోవడంతో పనులు మధ్యలోనే ఆపేశాడు. పనులు పూర్తిచేసి మత్స్యకారులను ఆదుకోవాలని ఎమ్మెల్యే గౌతు శిరీషకు విజ్ఞప్తి చేశాం.మినీ జట్టీయే ఆధారం టీడీపీ ప్రభుత్వ హయాంలో కేంద్రమంత్రిగా ఉన్న కింజరాపు ఎర్రన్నాయుడు నువ్వలరేవు తీరంలో మినీ జెట్టీని నిర్మించారు. అదే ఇప్పటికీ మత్స్యకారులకు ఎంతో ఉపయోగపడుతోంది. ఇక్కడే చేపలు నిల్వ ఉంచి వ్యాపారులకు అమ్మకాలు చేస్తున్నారు.

## ప్రజా సమస్యల పరిష్కార వేదికలో జిల్లా ఎస్పీ







**బాపట్ల-నవభూమి** :అర్జీదారుల సమస్యలను సంతృప్తికర రీతిలో పరిష్కరించాలని జిల్లా ఎస్పీ తుషార్ దూడి ఐపీఎస్ పోలీస్ అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమాన్ని ఎస్పీ నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా నలుమూలల నుండి వచ్చిన ప్రజల అర్జీలను ఎస్పీ స్వయంగా స్వీకరించారు. వారితో మాట్లాడి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. అర్జీదారుల సమస్యలను చట్టపరిధిలో విచారించి సంతృప్తికర రీతిలో పరిష్కారం చూపాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. కుటుంబ కలహాలు, భూ వివాదాలు, ఆర్థిక లావాదేవీలు ఇతర సమస్యలపై 63 మంది అర్జీదారులు వారి సమస్యలను ఎస్పీకి విన్నవించుకున్నారు.బాపట్ల జిల్లా అమర్తలూరు మండలం ఇంటూరు గ్రామానికి చెందిన దివ్యాంగురాలైన పోతుపాలేపు నాగరాజ (38 సం.//) తన సమస్యను చెప్పుకోవడానికి జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయానికి వచ్చినది. అధికారుల ద్వారా విషయం తెలుసుకున్న జిల్లా ఎస్పీ స్వయంగా ఆమె వద్దకే వెళ్ళి సమస్యను అడిగి తెలుసుకున్నారు. వెంటనే సంబంధిత పోలీస్ అధికారికి ఫోన్ చేసి చట్ట పరిధిలో విచారించి త్వరిత గతిన సమస్యను పరిష్కరించి బాధితురాలికి న్యాయం చేయాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ టి.పి. విఠలేశ్వర్, సిసిఎస్ డిఎస్పి జగదీష్ నాయక్, పిజిఆర్ఎస్ సెల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసరావు, ఎస్ఐ ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ఇమామ్ భూములు స్వాధీనం చేసుకోండి

**అనంత పురం మే 12 నవ భూమి** :సోమందేపల్లి మండలం తుంగోడు గ్రామ పొలం సర్వే నెంబర్ 28 కు సంబంధించి పెనుకొండ బాబయ్యా స్వామి ఇనామ్ భూమి ఉండగా పరిశ్రమల కోసం ప్రభుత్వం సేకరించే ప్రయత్నం చేయకూడదని భూములకు సంబంధించి జాగీర్దార్ లు ప్రజా సమస్యల పరిష్కార వేదిక కార్యక్రమం లో జెసి అభిషేక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. తమకు 1861 లో ఇనామ్ పట్టా తో పాటు ఇతర రికార్డులు ఉండగా రెవెన్యూ అధికారులు ప్రభుత్వ భూమిగా అధికారులు ప్రభుత్వానికి నివేదిక పంపారని ఇది దారుణం అన్నారు. మా భూములు మాకే దక్కేలా చూడాలని జాగీర్దార్ ఇల్లియాజ్ వినతి పత్రం అందజేశారు.

## అన్న క్యాంటీన్ నిర్మాణానికి చర్యలు



**మాడుగుల మే 12 నవభూమి:**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో అన్న క్యాంటీన్ నిర్మాణానికి సోమవారం గ్రామ సర్పంచ్ ఎడ్ల కళావతి ఆధ్వర్యం లో అధికారులు స్థలం పరిశీలించారు.అన్న క్యాంటీన్ నిర్మాణానికి అవసరమైన పనులకు త్వరలోనే మార్కింగ్ పనులు ప్రారంభిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమం లో తహసీల్దార్ కె.రమాదేవి , ఎంపిడిఓ కె.అప్పారావు , పంచాయితీ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ కె.మూర్తి బాబు , మాడుగుల పట్టణ టీడీపీ అధ్యక్షుడు రంజిత్ వర్మ , క్లస్టర్ ఇన్చార్జి పుప్పాల రమేష్ , మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సీ కార్పొరేషన్ లోన్స్ దరఖాస్తుల పరిశీలన 15న ఎంపీడీవో ప్రసాద్



**ఆత్మకూరు నవభూమి మే 12** :ఆత్మకూరు నియోజకవర్గం పరిధిలోని అనుముసముద్రంపేట మండలంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా సబ్సిడీ ఋణములకు దరఖాస్తు చేసుకున్న వారికి ఈనెల 15వ తేదీన గురువారం ఉదయం:10:30 గంటలకు ఎంపీడీవో కార్యాలయంలో బ్యాంకు మేనేజర్ల సమక్షంలో దరఖాస్తుల పరిశీలన జరుగు ఉందని ఎంపీడీవో ప్రసాద్ తెలిపారు. సబ్సిడీ ఋణముల కొరకు దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు వారి ఒరిజినల్ సర్టిఫికెట్స్ తో బ్యాంకు మేనేజర్ల సమక్షంలో గురువారం జరుగు దరఖాస్తుల పరిశీలనకు హాజరు కావాల్సిందిగా ఆయన కోరారు.

## జవాన్ మురళికి నివాళులు అర్పించిన గ్రామ పెద్దలు

**మాడుగుల మే 12 నవభూమి:**మాడుగుల : మండల కేంద్రం మాడుగుల లో స్థానిక బస్టాండ్ ఆవరణలో ఆదివారం సిందూర్ ఆపరేషన్ లో సరిహద్దులో పోరాడి వీరమరణం పొందిన జవాన్ మురళికి మాడుగుల గ్రామ పెద్దలు , నాయకులు ఆదివారం నీరాజనాలు అందించారు.మన్యం జ్యోతి సేవా సంఘం అధ్యక్షుడు మండల సతీష్ ఆధ్వర్యం లో మురళీ నాయక్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ యువత దేశానికి అండగా ఉండాలని కోరారు.దేశానికి ఆపద వచ్చినప్పుడు ప్రతి ఒక్కరూ భరత మాత కోసం యుద్ధం చెయ్యాల్సిందే అని అన్నారు.ఈ కార్యక్రమం లో ఉప సర్పంచ్ జవ్వాది వరహాలు , పలువురు నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



నవభూమి
www.navabhoomi.in
9 విజయవాడ
మంగళవారం
13,మే, 2025

# కన్నల పండువగా నారసింహుడి కల్యాణం



**నంద్యాల-నవభూమి:**నంద్యాల తెలుగుపేటలో వెలసిన ఘణమద్దిలేటి లక్ష్మీ నృసింహాస్వామి ఆలయ సప్తవిశంతి(27) వ వార్షిక వేడుకలు శనివారంనుంచి వైభవంగా నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా ఆలయ నిర్వహకులు మధుసూదన్ రాయల్ ఆధ్వర్యంలో ఆదివారం స్వామివారి జన్మనక్షత్రం స్వాతి నక్షత్రం , నరసింహ జయంతి పురస్కరించుకొని ఆలయంలో ఉదయం శ్రీదేవి భూదేవి సమేత మద్దులేటి లక్ష్మీ నృసింహా స్వామి కల్యాణం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ కల్యాణాన్ని త్రిదండి చిన్న జీయర్‌స్వామి శిష్యులు అందలం నరసింహచార్యులు అర్చకత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు శ్రీరామమూర్తి, భక్తులు పాల్గొన్నారు.ఆత్మకూరు: లక్ష్మీ సమేత నరసింహ స్వామి క్షేత్రంలో స్వామి జయంతి వేడుకలు అశేష జనవాహిని నడుమ వైభవంగా జరిగింది. ఆదివారం స్వాతి నక్షత్ర ముహూర్తాన్ని పురస్కరించుకుని స్వామివారి జయంతి వేడుకలను కన్నులపండువగా నిర్వహించారు. ముందుగా ఆలయంలో స్వామి, అమ్మవార్లకు లోకకల్యాణార్థం పంచామృతాభిషేకం గావించి పంచసూక్తాలను, కుంకుమార్చనలు చేపట్టారు. ప్రత్యేక అలం కరణ గావించి విశేష పూజలను నిర్వహించారు. స్వామిఅమ్మవార్ల తరుపున దంపతులు కల్యాణోత్సవంలో పాల్గొని తంతును పూర్తిచేశారు. నల్లకాల్వ నరసింహస్వామిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఉత్సవమూర్తులకు పల్లకీసేవ, ఊంజల సేవ నిర్వహిం చారు. భక్తులకు దేవస్థానం తరుపున అన్నవితరణ చేపట్టారు.

## అన్నదాత సుఖీభవ పథకం అర్హులైన రైతు సద్వినియోగం చేసుకోండి

### వ్యవసాయ అధికారి రామ్మోహన్



**మర్రిపాడు (నవభూమి) :**అన్నదాత సుఖీభవ కింద అర్హులైన రైతులను గుర్తించే కార్యక్రమాన్ని ప్రారంభించినట్లు మండల వ్యవసాయ అధికారి ఎస్ రామ్మోహన్ ఒక ప్రకటనలో తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వెబ్ ల్యాండ్ నందు భూమి గల రైతుల వివరాలను అన్నదాత సుఖీభవ వెబ్సైట్ పొందుపరుస్తున్నారని ఈనెల 20వ తేదీ వరకు ఆన్లైన్లో అన్నదాత సుఖీభవ పోర్టల్ లో రైతు సేవా కేంద్రం నందు, నమోదు చేసుకోవాలని తెలియజేశారు అంతేకాకుండా ప్రతి రైతు తమ యొక్క ఆధార్ కార్డు మరియు భూమి వివరాలు కలిగిన 1 బి, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తీసుకుని రైతు సేవా కేంద్రంలోని గ్రామ వ్యవసాయ సహాయకులను సంప్రదించాలని ఆయన అన్నారు.ఈ పథకం కింద ప్రతి రైతు కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 14000 వేల రూపాయలు, కేంద్ర ప్రభుత్వం 6000 రూపాయలు చొప్పున మొత్తం 20000 వేల రూపాయలు సాగు ఖర్చులు కొరకు జమ చేయడం జరుగుతుంది అని అన్నారు.

## శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందం

### యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్



**మర్రిపాడు (నవభూమి ):**చుంచులూరు గ్రామంలో వెలసివున్న మహిమాన్వితమైన శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారి దేవస్థానాన్ని ఆంధ్రప్రదేశ్ యాదవ్ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్ దర్శించి పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడ లేని,చుంచులూరు గ్రామంలో మాత్రమే వెలసి ఉన్న శ్రీ ఇంద్రాక్షీ అమ్మవారిని దర్శించుకోవడం చాలా ఆనందంగా ఉందనీ,అమ్మవారి దర్శనంతో తమ జన్మ ధన్యమైనదని అన్నారు.వారికి దేవస్థాన ప్రధాన అర్చకులు సామవేద శిరోమణి మురళి కృష్ణమాచార్యులు,దేవస్థాన కమిటీ సభ్యులు ఇరుకుమారి మురళి,జొన్నా సత్యనారాయణ దేవస్థానం యొక్క ప్రశస్తిని,ప్రాముఖ్యతను వివరించారు.

## దెందులూరు మండలం తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడిగా మాగంటి ,కార్యదర్శిగా నాగన్నబోయిన



**దెందులూరు. మే 12 నవభూమి :**దెందులూరు మండల టిడిపి అధ్యక్షుడిగా మాగంటి నారాయణ ప్రసాద్ (మిల్లు బాబు) కార్యదర్శిగా నాగన్నభోయిన సత్యనారాయణ. మండల పార్టీ ఉపాధ్యక్షుడిగా తలారి ధన్య కుమార్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సోమవారం దెందులూరు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో జిల్లా సమన్వయ కమిటీ నాయకులు ఇప్పిలి వెంకటేశ్వర యాదవ్ గారపాటి కొండయ్య చౌదరి వీరమాచినేని ప్రభాకర్. మోత్కూరు నాని బాబు మండల కమిటీ ఆధ్వర్యంలో గోపన పాలెం గ్రామం మాజీ సర్పంచ్ గా పనిచేసే ప్రస్తుతం దెందులూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గా పనిచేస్తున్న మాగంటి నారాయణ ప్రసాదం రెండవసారి మండల పార్టీ అధ్యక్షులుగా ఏకగ్రీవంగా మండల పార్టీ అధ్యక్షులుగా మిల్లు బాబును ఎన్నుకున్నారు. మండల పార్టీ కార్యదర్శిగా దెందులూరు మాజీ వైస్ ఎంపీపీ చల్ల చింతలపూడి గ్రామానికి చెందిన నాగన్న బోయిన సత్యనారాయణ ను మూడవసారి మండల పార్టీ కార్యదర్శిగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పోతునూరు మాజీ ఎంపీటీసీ తలారి ధన్య కుమారును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. వీరిని పలువురు నాయకులు బొకేను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

## డాక్టరేట్ పొందిన ఆంగ్ల అధ్యాపకులు రాజేష్ పేర్లి



**బాపట్ల - నవభూమి :** కర్లపాలెం మండలం మార్పు చెన్నాయివారి పాలెంకు చెందిన రాజేష్ పేర్లీ ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం, ఆంగ్ల విభాగం నుంచి డాక్టరేట్ పట్టా పొందారు. "పేయిత్ జస్టిస్- సోషియో - పోలిటికల్ రిపార్మ్స్ - ఏ కంపారిటివ్ స్టడీ ఆఫ్ మార్టిన్ అండ్ మార్టిన్ లూథర్ కింగ్ జూనియర్ అనే అంశంపై పార్మర్ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ రాజశేఖర్ పటెటి పర్యవేక్షణలో అధ్యాయనం చేశారు. వర్సిటీ రీసెర్చ్ సెల్ కో-ఆర్డినేటర్ ఆచార్య పి.సుధాకర్ రాజేష్ కు పీ హెచ్ డి ప్రధానం చేసేందుకు నోటిఫికేషన్ జారీ చేశారు. ఈ సందర్భంగా ఆంగ్ల విభాగాధిపతి ఆచార్య బి. కరుణ , ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ , వివిధ విభాగాల ఆచార్యులు, పలువురు ప్రముఖులు రాజేష్ పేర్లిని అభినందించారు. రాజేష్ పేర్లి ప్రస్తుతం కిట్స్ ఇంజనీరింగ్ కళాశాల గుంటూరులో ఆంగ్ల ఆధ్యాపకునిగా పని చేస్తున్నారు. ఈ సంధర్భంగా యాజమాన్యం అధ్యాపక బృందం అభినంధనలు తెలియజేశారు.

# మాజీ ఎమ్మెల్యేలు కార్పొరేషన్ చైర్మన్లుగా నియామకం




**భీమవరం-నవభూమి:**రాష్ట్ర ప్రభుత్వం కార్పొరేషన్ పదవుల్లో ఉమ్మడి జిల్లాకు తగిన చోటు లభించింది. రాష్ట్ర స్థాయిలో ఏడుగురికి ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా చైర్మన్ పదవులు వరించాయి. పశ్చిమ గోదావరి జిల్లాకు నాలుగు, ఏలూరు జిల్లాకు ఒకటి, తూర్పు గోదావరి జిల్లాకు రెండు పదవులు వచ్చాయి. ఈసారి నామినేటెడ్ నియామకాల్లో కనీ,వినీ ఎరుగని రీతిలో ఉమ్మడి పశ్చిమకు పెద్దపీట వేశారు. పార్టీలో సీనియర్లతో పాటు, కార్యకర్తలకు అవకాశం కల్పించారు. ఈ జాబితాను పరిశీలిస్తే నియోజకవర్గాల వారీగా త్యాగశీలురైన మాజీ ఎమ్మెల్యేలకు తగు ప్రాధాన్యం ఇచ్చినట్లయ్యింది. మాజీ మంత్రి పీతల సుజాతకు తొలి దఫాగా నామినేటెడ్‌లో ఒక పదవి ఇచ్చినా అప్పట్లో ఆమె దానిని స్వీకరించలేదు. ఆంధ్రప్రదేశ్ మహిళా సహకార ఆర్థిక కార్పొరేషన్ చైర్మన్‌గా పీతల సుజాతను తాజాగా నియమించారు. గత ఎన్నికల్లో ఆమెకు సీటు ఇవ్వకపోయినా అప్పటి నుంచి పార్టీ కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొంటున్నారు. పార్టీ ప్ర?ధాన కార్యాల యంలో పార్టీ పక్షాన విధానాలను ఎప్పటి కప్పుడు మీడియాకు వివరించడంలో ఆమె ముందు న్నారు. చాలా కాలంగా తనకు ప్రాధాన్యత కలిగిన పదవి ఇవ్వడం ఖాయమని, సీఎం చంద్రబాబు, యువనేత లోకేశ్‌లు ఖచ్చితంగా తనకు ప్రాధాన్యం ఇస్తారని ధీమాగా ఉండగా, ఇప్పుడది నెరవేరింది. తాడేపల్లి గూడెం నుంచి కూటమి ఎన్నికల పొత్తులో భాగంగా గతంలో పోటీ చేసే అవకాశం కోల్పోయిన వలవల బాబ్జీకి కార్పొరేషన్ చైర్మన్ పదవిని కేటాయిం చారు. నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జిగా చాన్నాళ్ల పాటు బాబ్జీ బాధ్యతలు నిర్వహిస్తున్నారు. పార్టీలో ఆయనకు మంచి గుర్తింపు ఉంది. ఇప్పుడు తాజాగా ఆ్ర?ధప్రదేశ్ భవన, ఇతర నిర్మాణ కార్మికుల బోర్డు చైర్మన్‌గా వలవలను నియమించారు. పార్టీకి విస్తృత సేవలం దించిన తాడేపల్లిగూడెంకు చెందిన ఆకాశపు స్వామిని ఆంధ్రప్రదేశ్ టైలర్ అభివృద్ధి సహకార సమాఖ్య చైర్మన్‌గా నియమించగా, మరోవైపు నర్సాపురానికి చెందిన కొల్లు పెద్దిరాజును ఆంధ్రప్రదేశ్ మత్స్యకారుల సహకార సంఘం చైర్మన్‌గా నియమిం చారు. ఇంకోవైపు ఏలూరు పట్టణాభివృద్ధి సంస్థ(ఇడా) చైర్మన్ పదవి కోసం సీనియర్లు ప్రయత్నించారు. అయితే దీర్ఘకాలికంగా పార్టీ పట్ల విధేయుడిగా, నమ్మకస్తుడిగా, క్రమశిక్షణ కలిగిన కార్య కర్తగా ప్రస్తుతం ఏలూరు నగర టీడీపీ అధ్యక్షుడిగా ఉన్న పెద్దిబోయిన వాణి వెంకట శివప్రసాద్ ఇడా చైర్మన్‌గా నియమించారు. పార్టీకి బద్ధులై వ్యవహరించే వారికి తగిన గుర్తింపు ఉంటుం దనే సంకేతాలు శివప్రసాద్ నియామకంతో అందరికీ తెలిసేలా చేశారు. కొవ్వూరులో గత ఎన్నికల్లో సీటు కోల్పోయిన మాజీ మంత్రి కేఎస్ జవహర్‌కు ఆంధ్ర ప్రదేశ్ ఎస్సీ కమిషన్ చైర్మన్‌గా గుర్తింపు దక్కింది. నిడదవోలు మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు గత ఎన్నికల్లో కూటమి పొత్తుల్లో భాగంగా మరోసారి పోటీ చేయడానికి అవకాశం లేకుండా పోయింది. అప్పట్లో ఖచ్చితంగా మీకు తగిన ప్రాధాన్యం కల్పిస్తామని ఆయనకు పార్టీ హామీ ఇచ్చింది. ఎమ్మెల్సీ లేదా ఇతర పదవులు దక్కుతాయని అందరూ భావించారు.అయితే కీలమైన ఆంధ్రప్రదేశ్ నైపుణ్యాభివృద్ధి సంస్థ చైర్మన్‌గా శేషారావును నియమించారు.పార్టీ కేడర్, నేతలు ఆశిస్తున్నట్లుగా విధేయతతో పాటు పార్టీ కోసం నిర్విరామంగా కష్టపడిన ఏలూరు జిల్లా టీడీపీ అ?ధ్యక్షుడు గన్ని వీరాంజనేయులును ఆప్కాబ్ చైర్మన్ పదవితో పాటు డీసీసీబీ చైర్మన్ పదవి వరించాయి. డీసీఎంఎస్ చైర్మన్‌గా నరసాపురం మండలానికి చెందిన జనసేన రాష్ట్ర కార్యదర్శి చాగంటి మురళీకృష్ణను నియమించారు. దీంతో కొద్దిరోజులుగా నెలకొన్న ఉత్కంఠకు తెర పడింది. ఆప్కాబ్ చైర్మన్ పదవి చాలా కాలంగా గన్నిని వరించడం ఖాయమని వినిపించింది. దానిని నిజం చేస్తూ అధికారికంగా ఆదివారం ప్రకటన వెలువడింది. డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్ పదవులకు మిగతా జిల్లాల్లో కొందరితో కూడిన జాబితాను పక్షం రోజుల క్రితమే ప్రకటించారు. ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల్లో జనసేన, టీడీపీకి తగిన రీతిలో నియామకాలు జరిగేలా జాగ్రత్తలు తీసుకున్నారు. ఫలితంగా ఈ రెండింటి నియామకంలో కొంత జాప్యం జరిగింది. దీనికి తెరదించుతూ ఉమ్మడి పశ్చిమ డీసీసీబీ చైర్మన్‌గా , రాష్ట్రస్థాయిలో ఆప్కాబ్ చైర్మన్‌గా నియమించి గన్నికి డబుల్ బొనంజా ప్రకటించారు. వాస్తవానికి డీసీసీబీ చైర్మన్ పదవికి జనసేన ఒకానొక దశలో పోటీకి వచ్చినట్టు అనిపించింది. అయితే తెలుగుదేశం ఆప్కాబ్ చైర్మన్ పదవి గన్నికి కేటాయించాలని చాన్నాళ్ల క్రితమే కీలక నిర్ణయం తీసుకుంది. దీనిలో భాగంగానే ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల్లో తూర్పుగోదావరి డీసీసీబీ జనసేనకు కేటాయిస్తే, ఉమ్మడి పశ్చిమలో టీడీపీకి చెందిన గన్నిని నియమించాలని భావించారు. ఈ నేపథ్యంలో కొంత కీలక చర్చ జరిగింది. ఉమ్మడి పశ్చిమలో డీసీఎంఎస్ చైర్మన్ పదవిని జనసేనకు కట్టబెట్టేలా ప్రతిపాదించారు. కానీ ఆ పార్టీ పక్షాన చైర్మన్ పదవికి ఎవర్ని నియమించాలనే విషయంలో కొంత తర్జనభర్జన సాగింది. ఈ నేపథ్యంలోనే ఉమ్మడి జిల్లా జనసేన అధ్యక్షుడు కొటికలపూడి గోవిందరావు (చినబాబు)ను నియమించబోతున్నట్టు ప్రచారం సాగింది. అయితే డీసీఎంఎస్ చైర్మన్ పదవి పట్ల చినబాబు ఆసక్తి కనబర్చకపోవడంతో వేరొకర్ని ప్రతిపాదించే క్రమంలో మరోసారి జాప్యం జరిగింది. చివరకు నరసాపురం నియోజకవర్గం లక్ష్మణేశ్వరానికి చెందిన, జనసేన రాష్ట్ర కార్యదర్శిగా ఉన్న చాగంటి మురళీకృష్ణను అదృష్టం వరించింది. డీసీఎంఎస్ చైర్మన్‌గా ఆయన్ని నియమిస్తూ ఆదివారం ప్రకటన వెలువడింది. సాధారణంగా పార్టీ నామినేటెడ్ పదవి విషయంలో అనేకమంది పోటీపడినా మురళీకృష్ణను గుర్తించి, నియమించడం విశేషం.విధేయతే కలిసొచ్చిందిపార్టీకి అత్యంత విధేయుడుగా కొనసాగడం ఒక ఎత్తయితే, గత ఎన్నికల్లో ఉంగుటూరు నుంచి పోటీ చేసే అవకాశం కోల్పోవడం పార్టీ గుర్తించి మరీ గన్నికి నామినేటెడ్ పదవుల్లో అత్యంత ప్రాధాన్యం ఇచ్చింది. ఉంగుటూరు నియోజకవర్గంలో గత ఎన్నికల్లో ఎవరు పోటీ చేయాలనే విషయంలో చివరివరకు టీడీపీ, జనసేనలో ఉత్కంఠ కొనసాగింది. చివరికి జనసేనకు కేటాయించడంతో, ఆ పార్టీయే బరిలో దిగి గెలుపొందింది. దీంతో ఈ స్థానం నుంచి మూడోసారి పోటీచేయాలని ఆశపడిన గన్నికి తగిన సమయంలో తగిన పదవి ఇస్తామంటూ టీడీపీ అధిష్ఠానం హామీ ఇచ్చింది. దీనికి తోడు ఏలూరు జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా గన్ని నియోజకవర్గాల్లో ఉన్న కొన్ని సమస్యలను పరిష్కరించారు. మరికొన్నింటిని అధినాయకత్వం దృష్టికి తీసుకెళ్లడం ద్వారా పార్టీకి నష్టం జరగకుండా జాగ్రత్తలు తీసుకున్నారు. పార్టీ కోసం ఉంగుటూరు సీటును త్యాగం చేసినందుకు ప్రతిగా ఎమ్మెల్సీ పదవి ఇస్తారని ప్రచారం సాగింది. ఎమ్మెల్సే జయమంగళ వెంకట రమణ తన పదవికి రాజీనామా చేసినప్పుడు ఆ స్థానంలో గన్ని నియామకం ఖాయమని ప్రచారం సాగిన కార్యరూపం దాల్చలేదు. ఈ ఏడాది జనవరిలో పశ్చిమ గోదావరి పర్యటనకు వచ్చినప్పుడు నారా లోకేశ్ కీలక వ్యాఖ్యలు చేశారు. తనకు స్వాగతం పలికేందుకు వచ్చిన గన్ని వీరాంజనేయులను ఉద్దేశించి.. 'ఆప్కాబ్ చైర్మన్ గారూ రండి' అంటూ సాదరపూర్వకంగా పిలిచారు. అప్పటి నుంచి గన్నికి ఆప్కాబ్ ఖాయమంటూ పార్టీలో నమ్మకం ఏర్పడింది. తీరా గత డీసీసీబీ, డీసీఎంఎస్ చైర్మన్‌ల నామినేటెడ్ జాబితాలో గన్ని ప్రస్తావన లేకపోవడం, ఆయన అనుచరవర్గంలో టెన్షన్ పెంచింది. అయితే పార్టీ సీనియర్లు మాత్రం లోకేశ్ మాటలే నిజం అవుతాయంటూ గన్నికి భరోసా ఇచ్చారు. గన్ని ఏదైతే కోరుకుంటున్నారో అదే పదవి కట్టబెట్టడం పార్టీలో ఆయనకు ఉన్న పరపతికి నిదర్శనంగా భావిస్తున్నారు. అందరూ ఆశించనట్లుగానే ఒకవైపు డీసీసీబీ చైర్మన్ పదవి, మరోవైపు ఆప్కాబ్ చైర్మన్‌గా నామినేటెడ్ చేయడంతో గన్ని శిబిరంలో ఉత్సాహం ఉరకలేసింది. ఆప్కాబ్ చైర్మన్‌గా నియమితులైన వీరాంజనేయులను ఏలూరు ఎమ్మెల్యే బడేటి చంటి, ఎంపీ పుట్టా మహేశ్ యాదవ్ ఆదివారం భీమడోలులోని ఆయన నివాసంలో కలిసి అభినందనలు తెలిపి సత్కరించారు. ఆయనతో పాటు ఏలూరు టీడీపీ అధ్యక్షుడు పెద్దిబోయిన శివప్రసాద్, ఏఎంసీ చైర్మన్ మామిళ్లపల్లి పార్థసార?థి, టీడీపీ నేత బెల్లంకొండ కిశోర్ ఉన్నారు.

# ధాన్యం దళారులపాలు!




**కర్నూలు-నవభూమి :**దశాబ్దం కాలంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలో ధాన్యం పండిస్తున్న రైతులు నిలువుదోపిడీకి గురవుతున్నారు. ఓ వైపు వ్యాపారులు, మరో వైపు దళారులు సిండికేట్‌గా మారి రైతులు పండించిన ధాన్యాన్ని తక్కువ ధరకు కొనుగోలు చేస్తున్నారు. అంతటితో ఆగక రైతులకు డబ్బులు కూడా ఇవ్వకుండా ముప్పుతిప్పలు పెడుతున్నారు. కొంత మంది వ్యాపారులు రైతుల నుంచి కొన్న ధాన్యాన్ని తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాలకు రాత్రిపూట ఎగుమతి చేస్తూ మార్కెటింగ్ శాఖకు చెల్లించాల్సిన సెస్సును కూడా ఎగ్గొడుతున్నారు. వీటన్నింటికీ చెక్ పెట్టే దిశగా కర్నూలు మార్కెట్ యార్డులో మార్చి నెలలో కర్నూలు మార్కెట్ కమిటీ సెలక్షన్ గ్రేడ్ సెక్రటరీ జయలక్ష్మి, అసిస్టెంట్ సెక్రటరీ వెంకటేశ్వర్లు, సూపర్‌వైజర్లు కేశవరెడ్డి, శివన్న, నాగేష్ తదితర ఉద్యోగులు ప్రజాప్రతినిధులను మార్కెటింగ్ శాఖ ఉన్నతాధికారులకు నచ్చజెప్పి యార్డులో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించారు. అయితే కర్నూలు మార్కెట్ యార్డులో ధాన్యం కొనుగోళ్లు ప్రారంభించినా రైతులు ఇక్కడకి రాకుండా తమ మిల్లులకే వచ్చేలా రైతులను కట్టడి చేస్తున్నారు. ఈ పరిస్థితుల్లో వ్యాపారులను దళారులను కట్టడి చేసి రైతులు ధాన్యాన్ని కర్నూలు యార్డుకు తీసుకువచ్చేందుకు అధికారులు చిత్తశుద్ధితో కర్నూలు మార్కెట్ కమిటీ యంత్రాంగానికి సహకరించడం లేదనే ఆరోపణలు వెలువెత్తుతున్నాయి.ఏటా 2 లక్షల ఎకరాల్లో వరి సాగుఉమ్మడి కర్నూలు జిల్లాలో కృష్ణ, తుంగభద్ర నదుల ఆధారంగా సుంకేసుల రిజర్వాయరుతో పాటు కేసీ కెనాల్, ఎస్సార్బీసీ, తెలుగుగంగ, సిద్దాపురం ఎత్తిపోతల పథకాలతో పాటు చెరువుల ద్వారా ఉమ్మడి కర్నూలు జిల్లాలో దాదాపు 2లక్షల ఎకరాల్లో ఖరీఫ్, రబీ సీజన్లలో రైతులు వరి పంటను సాగు చేస్తున్నారు. ఇప్పటిదాకా ఈ పంటనంతా రైతులు, వ్యాపారులు దళారుల చేతుల్లో పోసి వారు అం దించే నామమాత్రపు ధరను మాత్రమే పొందుతూ నష్టపోతు న్నారు. ఈ క్రమంలో అక్రమార్కులు ఇచ్చే మామూళ్లకు కొందరు అధికారులు తలొగ్గి రైతులకు నష్టాలను కలిగిస్తున్నారన్న ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికైనా కర్నూలు మార్కెట్ యార్డులో రైతుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ధాన్యం కొనుగోళ్లను పెంచేందుకు చర్యలు తీసుకోవాలంటూ సర్వత్రా డిమాండ్లు వ్యక్తమవు తున్నాయి. కలెక్టర్ ఈవిషయంలో జోక్యం చేసుకుని రెవెన్యూ, పోలీసు, సివిల్ సప్లయ్, మార్కెటింగ్ శాఖ యంత్రాంగాలను సమన్వయం చేసి వ్యాపారులు తప్పనిసరిగా కర్నూలు మార్కెట్ యార్డులో రైతుల నుంచి ధాన్యం కొనుగోలు చేపట్టేలా చేయాల్సిన అవసరం నెలకొంది. కర్నూలు యార్డులో ధాన్యం కొనుగోళ్లు పూర్తి స్థాయిలో చేపడితే.. రైతులకు గిట్టుబాటు ధర అందడమే కాకుండా మార్కెటింగ్ శాఖకు పెద్దఎత్తున సెస్సు రూపంలో ఆదాయం అందే అవకాశం ఉంది.రైతులకు అవగాహన కల్పిస్తున్నాం ఉమ్మడి కర్నూలు జిల్లాలో లక్షల ఎకరాల్లో వరి పంటలను రైతులు సాగు చేస్తున్నారు. రైతులు ఇప్పటి దాకా ధాన్యాన్ని మిల్లుల్లో వ్యయ ప్రయాసల కోర్చి వ్యాపారులకు అమ్ముకోవడం జరుగుతుంది. దీని వల్ల రైతులు నష్టపోవడమే కాకుండా మార్కెటింగ్ శాఖ ఆదాయానికి కూడా పెద్దఎత్తున గండి పడుతుంది. ఈ పరిస్థితిని నివారించేందు కోసం మార్కెటింగ్ శాఖ జేడీ రామాంజనేయులు, అదే విదంగా మంత్రులు టీజీ భరత్, బీసీ జనార్దన్ రెడ్డితో పాటు ఎమ్మెల్యేలతో మాట్లాడి కర్నూలు మార్కెట్ యార్డులో రెండు నెలల క్రితం ధాన్యం కొనుగోళ్లను ప్రారంభించాం. గ్రామాల్లో ఈ సమాచారాన్ని రైతులందరికీ తెలియజెప్పేందుకు ప్రచారాన్ని కూడా చేస్తున్నాం. త్వరలోనే కర్నూలు మార్కెట్ యార్డులో పూర్తి స్థాయిలో ధాన్యం కొనుగోళ్లు ప్రారభించడం జరుగుతుంది. వ్యాపారులు కూడా ఎట్టి పరిస్థితుల్లోనూ మిల్లుల్లో కాకుండా కర్నూలు మార్కెట్ యార్డులోనే రైతుల నుంచి ధాన్యాన్ని కొనుగోలు చేయాలని ఆదేశించాం.

## భావనారాయణ స్వామి వారి రథోత్సవం





**బాపట్ల - నవభూమి :** భావనారాయణ స్వామి ఆశీస్సులతో దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో, సుభిక్షంగా ఉండాలని రాష్ట్ర దేవాదాయ , ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. సోమవారం స్వామివారి రథోత్సవ కార్యక్రమంను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.ఈ సందర్భంగా రాష్ట్ర దేవాదాయ , ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి మాట్లాడుతూ బాపట్లలోని, భావపురి కాలనీలో కొలువైన శ్రీ మత్యుందరవల్లీ రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామి 1432వ బ్రహ్మోత్సవాలలో పాల్గొనటం చాలా ఆనందంగా ఉందని దేవాదాయ , ధర్మదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి అన్నారు. స్వామి వారికి ఆయన పట్టు వస్త్రాలు సమర్పించారు. భావనారాయణ స్వామి నవాహనిక వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 4వ తేదీ నుండి 19వ తేదీ వరకు జరుగునున్నాయని ఆయన తెలిపారు. భావనారాయన స్వామి వారి కొరకు 1.50 లక్షల ఖర్చుతో నూతన రధాన్ని తయారు చేయడం జరిగిందని ఆయన అన్నారు. వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా 9వ రోజు అయినటువంటి సోమవారం శ్రీ మత్సుందరవల్లి రాజ్యలక్ష్మి సమేత శ్రీ క్షీర భావనారాయణ స్వామివారి కల్యాణ మహోత్సవం అనంతరం నూతనంగా నిర్మించబడిన దివ్యరథంలో నగరోత్సవం నిర్వహించడం చాలా శుభపరిణామమని అన్నారు. భావనారాయణ స్వామి కొలువైన బాపట్లలో నివసించే ప్రజలందరూ ఎంతో ధన్యులని ఆయన అన్నారు. స్వామి వారి ఆశీస్సులతో దేశ,రాష్ట్ర ప్రభుత్వాలు సుభిక్షంగా ఉండాలని కోరారు. స్వామివారి దివ్య రథ నగర ఉత్సవంలో బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, జిల్లా కలెక్టర్ జె.వెంకట మురళి, బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ, చీరాల శాసనసభ్యులు ఎం.ఎం కొండయ్య, గుడి వంశపార పర్య ధర్మకర్త రమణబాబు, బాపట్ల రెవెన్యూ డివిజన్ అధికారి పి. గ్లోరియా, బాపట్ల మున్సిపల్ కమిషనర్ రఘునాథరెడ్డి మరియు తదితరులు పాల్గొన్నారు.



## ఆరోగ్య రంగంలో సహన ప్రేమతో నిండి ఉన్న నర్సుల సేవలు వెలకట్టలేనిది ఎమ్మెల్యే గిడ్డి







**అమలాపురం. మే .నవభూమిప్రతినిధి.**అంతర్జాతీయ నర్సుల దినోత్సవం సందర్భంగా సోమవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నర్సుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పి గన్నవరం ఎమ్మెల్యే సత్యనారాయణ పాల్గొన మాట్లాడుతూ ఆరోగ్య రంగంలో సహనం ప్రేమతో నిండి ఉన్న నర్సులు సేవలు వెలకట్టలేనిది ముఖ్యమైన పాత్ర పోషిస్తూ సహనం శ్రద్ధ ప్రేమతో నిండి ఉన్న విపత్కర పరిస్థితు లలో ధైర్య సాహసాలతో ప్రాణా. లను పణంగా పెట్టుకుని ప్రజలకు రోగులకు అందించిన సేవలు వర్ణినాతీతం అని అన్నారు. ఈ కార్యక్రమంలో నర్సులందరినీ ఆయన ప్రత్యేకంగా పూలమాలలు వేసి సాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు ఆయా గ్రామ పెద్దలు వైద్య బృందం పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## దరూరు పుల్లయ్య మృతికి అనంత సంతాపం



**అనంతపురం, మే 12 : నవ భూమి :**అనంతపురం మాజీ ఎంపీ దరూరు పుల్లయ్య మృతికి వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి సంతాపం తెలియజేశారు. సోమవారం బళ్లారిలో దరూరు పుల్లయ్య అనారోగ్యంతో తుదిశ్వాస విడిచారు. కాంగ్రెస్ పార్టీలో సుదీర్ఘ కాలం రాజకీయ జీవితాన్ని గడిపిన దరూరు పుల్లయ్య మరణం జిల్లాకు తీరనిలోటని తెలిపారు. హంద్రీనీవా జల సాధన కోసం దరూరు పుల్లయ్య కృషి చేశారని పేర్కొన్నారు. రాయలసీమలో సాగు, తాగునీటి కోసం జరిగిన అనేక ఉద్యమాల్లో దరూరు పుల్లయ్య కీలకంగా వ్యవహరించారని, పార్లమెంట్ స్థాయిలో గళమెత్తారని పేర్కొన్నారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు.